ప్రజాగళం PGN NEWS

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

RNI NO.APTEL/2006/18110

ప్రచురణ : నిజామాబాద్ | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | శనివారం 18-04-2026 | సంపుటి : 2 సంచిక :167 | పేజీలు : 8 | వెల : 1.00

### రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ ముందు ఉద్రిక్తత

హైదరాబాద్‌రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ముందు పేరెంట్స్ ఆందోళన కు దిగారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేసారు. పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేసారు. ప్రిన్సిపల్ బయటకు రావాలంటూ రోడ్డుపై బైఠాయించారు. ఈ నేపథ్యంలో అక్కడ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు.

## తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్‌ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలి

### కేంద్రమంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్‌ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ధాన్యం యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్కు తెలంగాణ అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని చెప్పారు. మంత్రి ఉత్తమ్ తో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి జోషి ని వారి నివాసంలో కలిశారు.దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్లో 90 ఎల్‌ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని వివరించారు. యాసంగి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లింగ్కు అనుకూలంగా ఉంటుందని, అందువల్ల యాసంగి పంటకు సంబంధించి మొత్తం 30 ఎల్‌ఎంటీ బాయిల్డ్ రైస్ (5 శాతం నూకతో), 5 ఎల్‌ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రికి చెప్పారు. బాయిల్డ్ రైస్ సరఫరాకు సంబంధించి ముఖ్యమంత్రి ప్రతిపాదనకు కేంద్ర మంత్రి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. 2014?15 వర్షాకాలం పంట అదనపు లెవీ సేకరణకు సంబంధించిన రూ. 1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని శ్రీ ప్రహ్లాద్ జోషి గారికి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉ ందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కోరారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు గాను పోషకాహార బియ్యాన్ని (ఈఖీఐ) పాఠశాలలు, వసతిగృహాలు, ఐసీడీఎస్ పరిధిలో పంపిణీ చేసేవారని, ఇటీవల దానిని నిలిపివేశారని పేర్కొంటూ వెంటనే పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కో-ఆర్డినేషన్ అద్వైత్ సింగ్ తో పాటు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక వ్యవస్థ..భారత్‌ను అధిగమించిన బ్రిటన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17భారత్.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు ఐఎంఎఫ్ తాజా అంచనాల్లో మాత్రం.. జీడీపీ ర్యాంకింగ్స్‌లో ఒక ర్యాంక్ కోల్పోయింది. భారత్‌ను బ్రిటన్ అధిగమించి ఐదో స్థానానికి చేరింది. భారత్ ప్రస్తుతం ఆరో స్థానంలో కొనసాగుతోంది. డాలర్ల పరంగా ఈ ర్యాంకుల్ని ప్రకటించింది. ఇటీవల డాలరుతో పోలిస్తే మన రూపాయి పతనం అవడం ఇందుకు ప్రధానంగా చెప్పొచ్చు. అంతర్జాతీయంగా ఎన్ని అనిశ్చితులు ఉన్నప్పటికీ.. భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం కొంత కాలంగా చెక్కుచెదరకుండా దూసుకెళుతోందన్న సంగతి తెలిసిందే. పలు రిపోర్ట్స్, ప్రపంచ బ్యాంకులు కూడా ఇదే మాట చెబుతూ వచ్చాయి. కరోనా విధ్వంసం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, ఆర్థిక మందగమనం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, తాజాగా ఇరాన్- ఇజ్రాయెల్- అమెరికా యుద్ధం.. ఇలా ఏ పరిస్థితుల్లో అయినా భారత ఆర్థిక వ్యవస్థపై అంతా సానుకూలంగానే ఉన్నారు. కొంత కాలం కిందట బ్రిటన్‌ను దాటి భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా అవతరించగా.. తర్వాత రాబోయే కొన్నేళ్లలోనే జపాన్, జర్మనీని కూడా అధిగమిస్తుందన్న అంచనాలు కూడా వెలువడ్డాయి. అయితే ఇప్పుడు ఒక్కసారిగా భారత్ ముందుకెళ్లడం కాదు కదా.. వెనక్కి మళ్లింది.. గతేడాదికి గానూ అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తాజాగా అంచనా వేసిన దాని ప్రకారం.. జీడీపీ ర్యాంకుల్లో భారత్ ఒక స్థానం దిగజారి ఆరుకు పడిపోయింది. బ్రిటన్.. ఐదో స్థానానికి చేరుకుంది. డాలర్ల పరంగా ఈ లెక్కలు విడుదల చేసింది ఐఎంఎఫ్. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ కొంత కాలంగా భారీగా పతనం అవడమే ఇందుకు కారణం. డాలరుతో పోలిస్తే రూ. 95 మార్కు దాటి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిల్ని నమోదు చేసింది. జీడీపీ విలువను డాలర్లలోనే కొలుస్తారు కాబట్టి.. రూపాయి పతనంతో భారత జీడీపీ విలువ తగ్గింది.దీనికి తోడు జీడీపీని లెక్కించే ప్రాథమిక సంవత్సరాన్ని ప్రభుత్వం మార్చింది. ఇది గణాంకాల్ని మరింత కచ్చితంగా చూపేందుకు చేసే సాంకేతిక ప్రక్రియ అయినప్పటికీ.. ఈ కారణంతో నామినల్ జీడీపీ సంఖ్యలు కాగితంపై కాస్త తక్కువగా కనిపిస్తాయి.2025 నాటికి ఐఎంఎఫ్ లెక్కల ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ జీడీపీ 3.92 ట్రిలియన్ డాలర్లుగా లెక్కగట్టింది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకు.. జపాన్ ఆర్థిక వ్యవస్థ 4.44 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. జర్మనీ జీడీపీ వృద్ధి రేటు 4.7శాతంగాఉండగా..ఇది మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా 30.8 ట్రిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉండగా.. చైనా 19.6 ట్రిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచింది.ప్రస్తుత పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ.. 2031 కి మాత్రం భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది. 2031లో భారత జీడీపీ 6.79 శాతానికి చేరుకుంటుందని ఐఎంఎఫ్ తన అంచనాల్లో పేర్కొంది. అప్పుడు జపాన్, యూకే (బ్రిటన్) జీడీపీ 5 శాతం వద్దే ఉంటాయని.. జర్మనీ ఆర్థిక వ్యవస్థ 6.35 ట్రిలియన్ డాలర్ల వద్ద ఉంటుందని పేర్కొంది. ఇక అమెరికా, చైనా జీడీపీ 2031 కల్లా వరుసగా 39, 27.5 ట్రిలియన్ డాలర్లుగా ఉంటాయని తెలిపింది.

## ఈసీకి సుప్రీం ఆదేశం వాళ్లందరికి ఓటు హక్కు ఇవ్వండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17పశ్చిమ్ బెంగాల్‌లో కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఎన్నికలకు ముందు చేపట్టడంపై మమతా బెనర్జీ అభ్యంతర వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించి, స్వయంగా వాదనలు వినిపించారు. వేలాది మందితో ఢిల్లీకి వెళ్లి నిరసనలు కూడా చేపట్టారు. ఈ క్రమంలో ఎస్ఐఆర్ వ్యాజ్యాలను సుప్రీం కోర్టు విచారిస్తోంది. తాజాగా, దీనిపై కీలక ఆదేశాలు జారీచేసింది. ట్రైబ్యునళ్లు పరిశీలన పూర్తయి, అనుమతించిన ఓటర్లను ఓటు వేయడానికి అనుమతించాలని ఆదేశాలు జారీచేశారు.పశ్చిమ్ బెంగాల్‌లో జరుగుతోన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం కీలక ఆదేశాలు వెలువరించింది. న్యాయస్థానం ఏర్పాటుచేసిన ట్రైబ్యునల్ ఆమోదించినవారంతా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకు గల ప్రత్యేక అధికారాలను ఉపయోగించి అప్పీలేట్ ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అప్పీలేట్ ట్రైబ్యునల్ ద్వారా అప్పీళ్లు అనుమతించిన (ఆమోదించిన) వ్యక్తులు ఏప్రిల్ 23న తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అర్హులని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఏప్రిల్ 21 లేదా ఏప్రిల్ 27 నాటికి అప్పీళ్లు పరిష్కరించిన ఇతర వ్యక్తులు కూడా తమ ఓట్లను వేయడానికి అనుమతించనున్నారు.ఇలాంటి సందర్భాలలో సవరించిన అనుబంధ ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఈసీఐను ఆదేశించిన సుప్రీం కోర్టు.. సంబంధిత వ్యక్తులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలు కల్పించింది. ఈ తీర్పుపై బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ హర్షం వ్యక్తం చేశారు. ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను బెంగాల్ సీఎం ముందు నుంచి వ్యతిరేకిస్తున్నారు. ఈసీతో ఆమె పోరాటం చేస్తున్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగింపునకు గురైన ఓటర్లు.. సంబంధిత పత్రాలను చూపించి పేర్లను నమోదుచేసుకునే అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఇందుకోసం సుప్రీంకోర్టు ఆదేశాలతో కలకత్తా హైకోర్టు ట్రైబ్యునల్స్ ఏర్పాటుచేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో మొత్తం 90 లక్షలకుపైగా ఓటర్లు తొలగించగా.. 60 లక్షల మందిని పెండింగ్‌లో పెట్టారు.

వీరంతా అవసరమైన పత్రాలను సమర్పించడంతో వాటి పరిశీలన జరుగుతోంది. ఇప్పటి వరకూ 30 లక్షల మంది పిటిషన్లను ట్రైబ్యునళ్లు పరిష్కరించినట్టు సమాచారం. సుప్రీంకోర్టు తీర్పుతో వీరంతా ఓటువేసేందుకు అవకాశం కలిగింది.అప్పీల్ పెండింగ్‌లో ఉంటే ఓటు హక్కు లభించదని సుప్రీం కోర్టు మరింత స్పష్టం చేసింది. మరో మాటలో చెప్పాలంటే అప్పీల్‌పై తీర్పు వెలువడే వరకు ఓటు వేయడానికి అనుమతి ఉండదని సుప్రీం కోర్టు పేర్కొంది. పశ్చిమ్ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పాల్గొన్న న్యాయాధికారులకు కల్పించిన భద్రత అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు కొనసాగుతుందని, తమ ముందస్తు అనుమతి లేకుండా దానిని ఉపసంహరించుకోవడానికి వీలులేదని సుప్రీంకోర్టు ఇటీవలే స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం.. మాల్దా జిల్లాలో ఏప్రిల్ 1న ఏడుగురు న్యాయాధికారులను ఘెరావ్ చేసినందుకు అరెస్టు చేసిన వారికి 'ఏమైనా రాజకీయ నేపథ్యం ఉందా' అని కూడా ఆరా తీసింది. ఈ సందర్భంగా 'దీనికి ఒక తార్కిక ముగింపునకు తీసుకురావాలి' అని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

## మీ మనస్సాక్షి చెప్పిందే వినండి..



### మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వండి: మోదీ

న్యూ ఢిల్లీ, మహిళా సాధికారత దిశగా కేంద్రం మరో కీలక ముందడుగేసింది. ఈ మేరకు పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు.'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు.మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా ?మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృత్తి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. మరికాసేపట్లో ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు.

## ఇది మహిళా బిల్లు కాదు, 2023లోనే బిల్లును ఆమోదించాం: రాహుల్

న్యూఢిల్లీ: ఇది మహిళా బిల్లు కాదని, 2023లోనే బిల్లును పార్లమెంటులో ఆమోదించడం జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల మ్యాప్‌ను మార్చే ప్రయత్నాలు బీజేపీ చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగం కంటే



మనువాదం అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటిషన్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ శుక్రవారంనాడు పాల్గొంటూ, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యం కొల్లకొడుతున్నారని, అధికారంలో దళిత హిందువులకు షేర్ లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శలు గుప్పించారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలు భయపడాల్సిన పని లేదని, ప్రభుత్వం వారి హక్కులను లాక్కునేందుకు తాము అనుమతించమని అన్నారు. ఓబీసీలను దూరంగా ఉంచి, వారి హక్కులను కొల్లగొట్టేందుకే కులగణను బైపాస్ చేసే ప్రయత్నం బీజేపీ చేస్తోందని తప్పుపట్టారు.మహిళా బిల్లు ముసుగులో ఎలక్టోరల్ మ్యాప్‌ను మార్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని రాహుల్ ఆరోపించారు. సమాజంలో దళితులు, ఓబీసీలు, వారి మహిళల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారనేది అందరికీ తెలుసునని అన్నారు.తల్లులుగా, చెల్లెళ్లుగా సమాజంలో మహిళలది కీలక పాత్ర అని రాహుల్ కొనియాడారు. తన నానమ్మ ఇందిర వల్లే ధైర్యం, ఆత్మవిశ్వాసం తనలో పెరిగాయని, నిజం గురించి మాట్లాడేందుకు తాను ఎప్పుడూ భయపడనని చెప్పారు. తన సోదరి ప్రియాంక గాంధీ సహా సభలో చాలా మంది మహిళల గురించి గొప్పగా మాట్లాడారని అన్నారు. మహిళలకు దేశ ఛోదక శక్తి అని ప్రధాని చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. తమ ఇద్దరికీ ఎలాంటి 'వైఫ్ ఇష్యూస్' లేవని చమత్కరించారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్, ఏప్రిల్ 17 : కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అనీశ్రీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.మాన్సూన్‌కు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక



## బిజేపీ యంపీ తేజస్వీ సూర్య దిష్టిబొమ్మను దహనం చేసిన కంటోన్మెంట్ కాంగ్రెస్ శ్రేణులు

భారత రాజ్యాంగానికి లోబడి పార్లమెంటులో ఆమోదం పొంది ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బిజెపి యంపీ తేజస్వీ సూర్య నిన్న పార్లమెంటులో మాట్లాడుతూ దేశ విభజనతో పోల్చి తెలంగాణ ప్రజల పట్ల తమ ద్వేషాన్ని బయట పెట్టుకుని, తెలంగాణపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పికెట్ లోని జెబియస్ చౌరస్తాలో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజస్వీ సూర్య దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ అవకాశం వచ్చినప్పుడల్లా బిజెపి పార్టీ తెలంగాణపై తన ద్వేషాన్ని బయటపెట్టుకుంటుందని గతంలో మోడీ కూడా తల్లి నుంచి బిడ్డను వేరు చేశారని మాట్లాడారని, నిన్న సందర్భం కాకపోయినా పార్లమెంటులో ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పై నోరు పారేసుకున్నారని వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని అతని పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని లేకపోతే బిజెపి చేతిలో అవమానపడ్డ తెలంగాణ ప్రజల దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ లు కదీర్వన్, వేణుగోపాల్ రెడ్డి, ముప్పిడి మధుకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగినేని సరిత ఉపాధ్యక్షులు బల్వంత్ రెడ్డి, శాంసన్ రాజు, సదానంద్, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవానీ,నాయకులు సంకి రవీందర్, సంతోష్ యాదవ్, ధనలక్ష్మి ,జమీల్, అరవింద్ , నరేష్, మహేష్, సత్యనారాయణ,వినోద్ తదితరులు పాల్గొన్నారు

## మాలల జనభా ను తగ్గించి చూపించారు

హైదరాబాద్ మాలల జనాభాను తగ్గించి చూపడం సమాజంలో, రాజకీయంలో బలహీనపరిచే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మాల విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాల విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ మాలల జనాభాను తక్కువగా చూపడం వెనుక పెద్ద కుట్ర ఉందని, దళితుల రాజకీయ, సామాజిక హక్కులను హరించే ప్రయత్నమన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ జనాభాకు, ప్రభుత్వం వెల్లడించే నివేదికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఇది కుట్రలో భాగమన్నారు.వాస్తవ జనాభా లెక్కలు తెలియాలంటే సమగ్రమైన కులగణన జరగాలని, అప్పుడే దళితులకు, ముఖ్యంగా మాలలకు న్యాయం జరుగుతుందని మాల విద్యార్థి నేతలు డిమాండ్ చేశారు.

## పల్లవి కాలేజీలో సాండ్ ఆర్ట్ రంగోలి

రంగారెడ్డి భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మహిళల సాధికారతకు మద్దతుగా, 33% మహిళా రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా హైదరాబాద్ హయత్ నగర్ పల్లవి ఇంజనీరింగ్ కాలేజ్ లో 3ఆ సాండ్ ఆర్ట్ రంగోలి ప్రదర్శన ,మహిళా విద్యార్థులతో ప్రదర్శన చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కలేని విధంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తీసుకురావడం నరేంద్రమోడి ఘనతే అన్నారు.దేశంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని మహిళలకు పెద్దపీట వేస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. 33 శాతం రిజర్వేషన్లు మహిళా లోకానికి పెద్ద వరం లాంటిధన్నారు.

## బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్ఎస్వీ నేతలు

హైదరాబాద్ నాంపల్లి లోని బిజెపి కార్యాలయాన్ని బిఆరేస్వి విద్యార్థులు ముట్టడించారు. పార్లమెంటు లో బిజెపి ఎంపీ తేజస్వి తెలంగాణ ఏర్పాటును షేత్రు దేశం అయిన పాకిస్థాన్ తో పోల్చడాన్ని నిరసిస్తూ... బిఆరేస్వి విద్యార్థులు నాంపల్లి లోని బిజెపి కార్యాలయం ముట్టడించారు. బిజెపి ఎంపీ తెలంగాణ అమరవీరుల త్యాగాలను,తెలంగాణ ప్రజల మనోభావాలను కించపర్చడని ఆగ్రహం వ్యక్తంచేశారు. బిజెపి ఎంపీ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షేమాపన చెప్పాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. బిజెపి కార్యాలయం ముందు తేజస్వి చిత్ర పటం దహనం చేసారు. బిఅరెఎస్వి,బిజె వైఎం విద్యార్థుల మధ్య బాహాబాహి జరిగింది. పోలీసులు అడ్డుకొని బిఆరేస్వి విద్యార్థులను అరెస్ట్ చేసి తరలించారు

## ఓయూ లో ఎన్ఎస్యూఐ నిరసన

హైదరాబాద్ బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను నిరసిస్తూ ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దహనం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఎన్ ఎస్ యు ఐ జాతీయ నాయకులు కోట దుర్గరాజు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎడవల్లి వెంకట స్వామి మాట్లాడుతూ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణను అవమానపరిచేలా ఉందన్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేసారని అన్నారు. ఇప్పుడు అదే పార్టీకి చెందిన ఎంపీ కూడా తెలంగాణ పట్ల తన అక్కసును వెలగక్కడం జరిగిందన్నారు. తేజస్వి సూర్య తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో బిజెపి ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

**రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు**

**ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**

**డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్స పై శిక్షణ, అవగాహన**

రాజన్న సిరిసిల్ల వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్, ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ఈసందర్భంగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా స్పందించి ప్రాణాలు కాపాడేది వాహనాల డ్రైవర్లేనని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అలాగే విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు 'రహవీర్' పథకం కింద ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను సమీప ప్రధాన రహదారుల వెండి ఉన్న ఆసుపత్రులకు తరలిస్తే వారికి వారం రోజులపాటు ఉచిత చికిత్స అందిస్తూ.. రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు. ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 'రహవీర్' పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం ఇస్తామని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు తెలంగాణలో రోజుకు సుమారు 70 రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని అందులో 20 వరకు మరణాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఓవర్ స్పీడ్, తప్పుగా ఓవర్ టేకింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలు 80 కిమీ వేగ పరిమితి లోపలే నడపాలని ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న స్పీడ్ సైన్ బోర్డులను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్ ధరించకపోవడం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని హెచ్చరించారు.

## గాంధీ అసుపత్రిలో రౌడీ షీటర్లకు డిఆడిక్షన్ చికిత్స

సికింద్రాబాద్నగరంలో మధ్యరాత్రి సమయంలో మధ్యం, గంజాయి సేవిస్తున్న రౌడీషీటర్లపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు పట్టుబడ్డ గంజాయి, మందుబాబుల ప్రవర్తనలో మార్పు వచ్చేందుకు వివిద పోలీస్ స్టేషన్ ల పరిధిలో 180 మందిపై కేసులు నమోదు చేయగా 35 మంది గంజాయి మధ్యం సేవించి పోలీసులకు పట్టబడ్డారు. వారం రోజుల క్రితం వీరిలో ప్రవర్తన వచ్చేందుకు వైద్యం చేయించేందుకు 35 మంది రౌడీషీటర్లకు గాందీ ఆస్పత్రిలో ప్రత్యేక గది ఏర్పాటు చేశారు. సాధరణ రోగులకు అందించే వైద్యం విదంగా వీరికి కూడా ఉదయం మధ్యాహ్నం రాత్రి సమయంలో వైద్యంతో పాటు భోజనం అందిస్తున్నారు. మరో పది రోజుల పాటు రౌడీ షీటర్లు గాంధీలో ఉండాల్సిన అవసరం ఎంతైన ఉందని కమిషనర్ సజ్జనార్ తెలిపారు. అయినప్పటికి వీరిలో ప్రవర్తన రాకపోతే మళ్ళీ గాంధీలో చేర్పించి కౌన్సిలింగ్ వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రౌడీ షీటర్ల తల్లిదండ్రులను గాంధీకి పిలిపించి వీరితో సీపీ సజ్జనార్ మాట్లాడారు. మీ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని లేదంటే భవిష్యతు నాశనం చేసుకుంటారన్నారు. మీ పిల్లలకు మీరే మంచిచేసుకోవాలని సూచించారు

## మొక్కజొన్న సబ్‌సెంటర్లకు గ్రీన్ సిగ్నల్

భైంసా మొక్కజొన్న కొనుగోలుకు సబ్‌సెంటర్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అవసరమైన చోట్ల అదనపు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలిపారు. హైదరాబాద్‌లో మార్క్‌ఫెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ముధోల్ నియోజకవర్గంలో సబ్‌సెంటర్ల అవసరాన్ని వివరించినట్లు చెప్పారు. ఇప్పటికే మండల కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లో క్వింటాలుకు సుమారు రూ.700 వరకు అధిక ధర లభించే అవకాశం ఉందని తెలిపారు. ముధోల్‌లో 30కి పైగా సబ్‌సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పంట అమ్ముకోవాలని సూచించారు.

# పురుషుల్లో రొమ్ము క్యాన్సర్

హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రపంచవ్యాప్తంగా ఏటా కోటి మందిని క్యాన్సర్ మహమ్మారి బలిగొంటుండగా.. పురుషుల్లోనూ రొమ్ము క్యాన్సర్ వేగంగా విస్తరిస్తోంది. రొమ్ము క్యాన్సర్ కేవలం మహిళలకే వస్తుందన్న అపోహ వల్ల పురుషులు లక్షణాలను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫలితంగా 87 శాతం కేసులు చివరి దశలో బయటపడుతున్నాయని సనత్‌నగర్ ఈఎస ఐసీ అధ్యయనం వెల్లడించింది. ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయగలిగే ఈ వ్యాధిని అవగాహన లోపం వల్ల ప్రాణాంతకంగా మార్చుకుంటున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ప్రపంచాన్ని శరవేగంగా కబళిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా దాదాపు కోటి మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలోనూ లక్షల సంఖ్యలో కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. ఒకసారి క్యాన్సర్ బారిన పడితే బయటపడడం చాలా కష్టం. చికిత్స తీసుకుంటూనే మరెన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక రొమ్ము క్యాన్సర్ అనగానే కేవలం మహిళలకు మాత్రమే వచ్చే వ్యాధిగా సమాజంలో ఒక బలమైన ముద్ర ఉంది. కానీ, పురుషుల్లో కూడా ఈ వ్యాధి ప్రబలుతోందని, అది కూడా ప్రాణాంతకమైన చివరి దశలో బయటపడుతోం దని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని సనత్‌నగర్ ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ 2019 నుంచి 2025 మధ్య కాలంలో నిర్వహించిన ఒక ప్రత్యేక అధ్యయనంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.ఈఎస్ఐసీ అధ్యయనంలో పాల్గొన్న 15 మంది రోగుల డేటాను విశ్లేషించగా.. అందులో 60 శాతం మంది థర్డ్ స్టేజ్‌లో, 26.7 శాతం మంది ఫోర్త్ స్టేజ్‌లో ఉన్నప్పుడు మొదటిసారి డాక్టర్‌ను సంప్రదించారు. అంటే సుమారు 87 శాతం మందిలో క్యాన్సర్ శరీరం అంతటా వ్యాపించిన తర్వాతే చికిత్స ప్రారంభమైంది. లక్షణాలు కనిపించినప్పటి నుంచి వ్యాధి నిర్ధారణ అయ్యే వరకు సగటున ఆరు నెలల జాప్యం జరుగుతోందని డాక్టర్లు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న రోగులలో చాలా మందికి చనుమొన వెనుక గడ్డలు, చర్మం మె?ద్దుబారటం, చనుమొన లోపలికి కుంచించుకుపోవడం వంటి లక్షణాలు కనిపించాయి. ఇద్దరు రోగులలోనైతే వ్యాధి తీవ్రత పెరిగి పుండ్లు కూడా పడ్డాయి. ఇటువంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని డాక్టర్లు సూచిస్తున్నారు.ఈఎస్ఐసీ ఆంకాలజీ విభాగం హెడ్ డాక్టర్ గుమ్దల్ విశేష్ మాట్లాడుతూ.. ఆయా రోగుల్లో ఎవరికీ ఫ్యామిలీలో క్యాన్సర్ హిస్టరీ, హార్మోన్ల సమస్యలు వంటి ముందస్తు ముప్పు కారకాలు లేవని చెప్పారు. పురుషుల్లో ఈ వ్యాధి అరుదు కావడంతో.. ప్రారంభ లక్షణాలను తప్పుగా అర్థం చేసుకోవడమే ఈ జాప్యానికి కారణమని అంటున్నారు.ఇక2025లోజరిగినఫాలోఅప్ ప్రకారం.. 60 శాతం మంది రోగులు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారు. ఇద్దరు వ్యాధి తీవ్రతతో మరణించగా.. 26.7 శాతం మంది చికిత్స ఆపేశారు. ఈఎస్ఐసీలో ఉచిత చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ.. సుదూర ప్రయాణాలు, సామాజిక వివక్ష, అవగాహన లోపం వల్ల రోగులు చికిత్సకు దూరమవుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు.మహిళల రొమ్ము క్యాన్సర్‌పై ఉన్నంత అవగాహన పురుషుల విషయంలో లేకపోవడం పెద్ద లోపంగా మారిందని అంటున్నారు. పురుషుల కోసం ప్రత్యేకంగా క్యాన్సర్ మార్గదర్శకాలు లేవని వైద్య నిపుణులు చెబుతున్నారు. పబ్లిక్ హెల్త్ మెసేజింగ్‌లో పురుషుల రొమ్ము క్యాన్సర్‌ను కూడా చేర్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల క్యాన్సర్‌ను నోటిఫైబుల్ డిసీజ్‌గా గుర్తించడం వల్ల డేటా మెరుగుపడుతుందని అయితే జాతీయ స్థాయిలో దీనిపై ప్రత్యేక విధానాలు రావాలని నిపుణులు కోరుతున్నారు

# కనిపించకుండానే నిర్మానుష్యం



హైదరాబాద్, ఏప్రిల్ 17, భానుడి ప్రతాపంతో పగటి వేళ వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే పగటి వేళ రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం నెలకొని ఉంది. గరిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నవోదవ్వడవే కాకుండా సెగగాలుల తీవ్రతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచి ఎండల తీవ్రత మొదలవుతుంది. సాయంత్రం ఐదు గంటల వరకూ ఎండల తీవ్రత తగ్గడం లేదు.ఆంధ్రప్రదేశ్ లో ఎండల తీవ్రతతో పాటు వడగాల్పులు కూడా వీస్తుండటంతో బయటకు రావాలంటేనే భయమేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు అన్ని చోట్ల నలభై రెండు నుంచి నలభై నాలుగు డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పల్నాడు, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అమరావతి వాతావరణ శాఖ వెల్లడించింది. దాదాపు రాష్ట్రంలోని సగం మండలాల్లో వడగాలులు వీస్తున్నాయని, ఉత్తర కోస్తా ప్రాంతంలో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారుతెలంగాణలో నేడు, రేపు ఎండలు మరింత పెరిగే అవకాశం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రోజు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరికొన్ని జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. 262 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందన్నారు. తెలంగాణలో క్రమంగా ఎండలు పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో ఎండల ధాటికి ఇళ్లకే ప్రజలు పరిమితం అవుతున్నారు. ఆదిలాబాద్‌లో 43.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 42.6 డిగ్రీలు, మిగిలిన అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో ఎండలు, వడగాలులు మరింత ప్రభావం చూపనున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు కోస్తా, రాయలసీమలో 42-44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. 46 మండలాల్లో తీవ్ర వడగాలులు, 73 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఎండ తీవ్రత, ఉక్కపోతపై ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న అధికారులు సూచిస్తున్నారు

## జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**మండలంలోనిర్మాణం అవుతున్న పలు భవనాల పరిశీలన**

జగిత్యాల /బుగ్గారం :17 ఎప్రిల్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం తో పాటు యశ్వంతరావు పేట గ్రామంలో శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. యశ్వంతరావుపేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం బుగ్గారంలోనిఎదుల బోర్లలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం,మూడు గ్రామల సమైక్య భవనాల నిర్మాణం, తహసిల్దార్ మండల పరిషత్ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులను, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ఆయా కాంట్రాక్టర్ లతో, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో, సంబంధిత శాఖల అధికారులతో ఆయన మాట్లాడాతూ నిర్మాణ పనులు త్వరగా, నాణ్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులు కూడా త్వరలోనే అవుతాయని, పనులు ఆలస్యం కాకూడదని తెలిపారు.డీఆర్డీఏ పిడి రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ గౌడ్, మండల తహసీల్దార్ భూమేశ్వర్, ఇంచార్జ్ ఎంపిడివో అనుమల్ల వాసవి, ఎపిఎం రమాదేవి,వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య, వార్డ్ సభ్యులు బెజ్జారపు రాజు, పంచాయతీ కార్యదర్శి అక్బర్, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, విడిసి కోర్ కమిటీ చైర్మన్ పెద్దనవేని రాగన్న, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్ తదితరులు ఉన్నారు.

## జనగణన శిక్షణ ఏర్పాట్ల పరిశీలన

రాయికల్: ఏప్రిల్ 17ఈ నెల 18 వ తేదీ నుంచి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనగణనలో భాగంగా ఎన్యూమరేటర్లకు మరియు సూపర్ వైజర్లకు మొదటి విడతలో భాగంగా మే 11వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టే ఇండ్ల గణనపై నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను తహసీల్దార్ నాగార్జున పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాయికల్ మండలానికి సంబంధించి 81 మంది ఎన్యూమరేటర్లు,13 సూపర్ వైజర్లకు మూడు దశలుగా (18-29 ఏప్రిల్) అందించే శిక్షణలో జనగణనకు చెందిన అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని,శిక్షణను విజయవంతం చేయాలని,ప్రజా ప్రతినిధులు గ్రామాల్లోని ప్రతి ఇంటి వివరాలను నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ ట్రైనర్ కడకుంట్ల అభయ్ రాజ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య,ఉపాధ్యాయులు మహేశ్వర శర్మ,తరంగిణి,పుర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ అవర్, సీపీఆర్‌పై అవగాహన



చుంచుపల్లి, ఏప్రిల్ 17 : రహదారి ప్రమాదాలను తగ్గించడంతో పాటు ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ ప్రాణ రక్షణ చర్యలు అందించాలనే లక్ష్యంతో కొత్తగూడెం రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అరైవ్-అలైవ్ రహదారి భద్రత వారోత్సవాలు స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎం ఓ హెచ్ఓ తుకారం రాథోడ్(జిల్లా వైద్య ఆరోగ్య అధికారి) వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే తొలి గంట ఎంతో కీలకమని, ఆ సమయంలో బాధితులను ఆస్పత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఆలస్యం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని అధికారులు తెలిపారు.అదేవిధంగా గుండె ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎలా చేయాలో వైద్యాధికారులు ప్రాక్టికల్‌గా చూపించి డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రమాద స్థలంలో ఉన్న వారు భయపడకుండా ముందుకు వచ్చి సహాయం చేయాలని, ప్రభుత్వం కూడా గుడ్ సమారిటన్ విధానంతో సహాయం చేసే వారికి రక్షణ కల్పిస్తుందని వివరించారు. కారు, ఆటో డ్రైవర్లకు రహదారి నియమాలు పాటించడం, వేగ నియంత్రణ, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం వంటి భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని హెచ్చరించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా డ్రైవర్లలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించి ప్రమాదాల సంఖ్యను తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుభాషిని, ఎంవీఐ నిర్మల, మనోహర్, శ్వేత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్ కార్యాలయాల ఎదుట నల్లబ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన



మాగనూరు : ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించిన నిరసన (తెలిపారు. మాగనూరు, కృష్ణ తహసీల్ కార్యాలయాల ఎదుట నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు నెలకు రూ.700 కోట్లు విడుదల చేసిన ఇంకా దాదాపు 13వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని ఏక మొత్తంలో వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య కార్డుల మంజూరీలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యాన్ని భరించలేకపోతున్నామని పేర్కొన్నారు.మే 1వ తేదీ నుంచి కొత్త ఈహెచ్ఎస్ స్కీం విధి విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండవ పీఆర్సీని అమలు చేయాలని , పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు.

# రుణమాఫీపై నిలదీసినందుకు రైతులపై అక్రమ కేసులు : మాజీ మంత్రి వేముల ఆగ్రహం

నిజామాబాద్ : రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్నినిలదీసినందుకు నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి బీఆర్ఎస్ నాయకులను, రైతులపై అక్రమ కేసులు పెట్టి రెండేండ్లుగా కోర్టుల చుట్టూ తిప్పుతుండడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని తీవ్రంగా ఖండించారు. బాల్కొండ నియోజకవర్గంలో 52,000 మంది రైతులకు రుణమాఫీ కావాల్సి ఉండగా కేవలం 22,000 మంది రైతులకు రుణమాఫీ చేసి ఇంకా 30,000 మంది రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు.వీటిపై ప్రభుత్వాన్ని నిలదీసినందుకు కేసులు పెట్టి శుక్రవారం ఆర్మూర్ కోర్టులో కేసు హియరింగ్‌కు హాజరైన బీఆర్ఎస్ నాయకులు,రైతులు తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వెంటనే పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేయడం సమంజసమని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతులపై ఉన్న కేసులను ఉపసంహరించుకోవాలని , పూర్తి స్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని ,రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని వేముల డిమాండ్ చేశారు.



# గౌహతి హైకోర్టుకు వెళ్లండి..

## సుప్రీంకోర్టులో పవన్ ఖేరాకు మళ్లీ దక్కని ఊరట

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు మళ్లీ సుప్రీంకోర్టు మొండిచెయ్యి చూపించింది. అస్సాంలో పోలీసులు నమోదు చేసిన కేసులో రెండోసారి కూడా ఆయన ఊరట దక్కలేదు. గౌహతి కోర్టును ఆశ్రయించాలని పవన్ ఖేరాను సుప్రీంకోర్టు కోరింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ట్రాన్సిట్ ముందస్తు బెయిల్‌ను పొడిగించేందుకు సుప్రీకోర్టు వరుసగా రెండో సారి నిరాకరించింది.





అస్సాం పోలీసులు ఖేరాపై పరువునష్టం, ఫోర్జరీ కేసులు నమోదు చేశారు. ఈ కేసులో ఉపశమనం కావాలంటే గుహతి హైకోర్టును ఆశ్రయించాలని జస్టిస్ జేకే మహేశ్వరి, ఏఎస్ చంద్రకర్‌తో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. మీరు వెళ్లి అస్సాంలో పిటీషన్ దాఖలు చేయండి, కోర్టు చూసుకుంటుందని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ సమాచారంఅస్సాం సీఎం బిశ్వశర్మ భార్య రినికి భుయాన్‌కు పలు దేశాల్లో పాస్‌పోర్టులు ఉన్నట్లు ఓ మీడియా సమావేశంలో ఖేరా ఆరోపించారు. ఆ ఆరోపణల నేపథ్యంలో ఖేరాపై కేసు బుక్ చేశారు. ఏప్రిల్ 7వ తేదీన ఢిల్లీలోని ఖేరా ఇంటికి అస్సాం పోలీసులు వెళ్లారు. ఇక ట్రాన్సిట్ బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. ఏప్రిల్ 10వ తేదీన ఆయనకు తెలంగాణ కోర్టు రిలీఫ్ ఇచ్చింది. కానీ తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై ఏప్రిల్ 15వ తేదీన సుప్రీం స్టే ఇచ్చింది. దీంతో సుప్రీంకోర్టు స్టేను సవాల్ చేస్తూ ఖేరా ఇవాళ మళ్లీ సుప్రీంలో దరఖాస్తు చేసుకున్నారు. స్టే ఎత్తివేసేందుకు సుప్రీం నిరాకరించడంతో.. నేనేమైనా ఉగ్రవాదినా అని ఖేరా తరపున న్యాయవాది సింఘ్వీ అన్నారు.

# బీజేపీ నేతల వ్యాఖ్యలతో అమరుల ఆత్మలు ఘోషస్తున్నాయి : జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, ఏప్రిల్ 17 : తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలతో తెలంగాణ పోరాటంలో అమరులైన వారి ఆత్మలు ఘోషిస్తున్నాయని సిద్దిపేట జిల్లా తొగుట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. నిండు పార్లమెంటు సాక్షిగా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ విభజన భారత్ నుండి పాకిస్తాన ను విభజన చేసిన విధంగా పోల్చడంపై ఆయన మండిపడ్డారు. తెలంగాణ గురించి ఏం తెలుసని తేజస్వీ సూర్య మాట్లాతున్నాడని, తెలంగాణ కోసం నాడు ఎల్ కే అద్వానీ, సుష్మాస్వరాజ్ లు మద్దతివ్వగా నేటి తరం ప్రధాని మోదీ నుండి మొదలుకొని అమిత్ షా, నేటి తేజస్వీ సూర్య వరకు తెలంగాణకు వ్యతిరేకంగా విషం చిమ్ముతున్నారని ఆయన విమర్శించారు.తెలంగాణ



సమాచారంతేజస్వీ సూర్య తెలంగాణ ఏర్పాటుపై విమర్శలు చేస్తుండగా, తెలంగాణ నుండి ప్రాతినిధ్య వహిస్తూ తెలంగాణ ఆత్మను ప్రతిభింభించాల్సిన కాంగ్రెస్, బీజేపీ కి చెందిన 16 మంది ఎంపీలు ఉత్సవ విగ్రహాల్లా స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. తమిళనాడుపై తేజస్వీసూర్య ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండగానే పార్టీలకతీతంగా అక్కడి ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అడ్డుకున్నారని, వారికి ఉన్న రేషం, చేవ మన ఎంపీలకు లేదా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు బోధనం కనకయ్య, సుతారి రమేష్, కుర్మ యాదగిరి, బండారు స్వామిగౌడ్, అరుణ్ కుమార్, బిక్షపతి, రాంబాబు, జహంగీర్, అంజియాదవ్, నవీన్ తదితరులున్నారు.

# చాణక్యుడే ఖంగుతినేవాడు.. అమిత్ షాను నవ్వించిన ప్రియాంకా గాంధీ..

న్యూఢిల్లీ: ప్రియాంకా గాంధీనవ్వించారు. లోక్‌సభలో చాలా స్మూత్‌గా ఆమె మాట్లాడారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై ఆమె లోక్‌సభలో గురువారం ప్రసంగించారు. ఆ సమయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై ఆమె జోకేశారు. బిల్లులు రూపొందించిన విధానం గురించి ప్రస్తావిస్తూ అమిత్ షాపై ప్రియాంకా గాంధీ కామెంట్ చేశారు. హోంమంత్రి నవ్వుతున్నారని, ఆయనే మొత్తం ప్లాన్ చేశారని, ఒకవేళ చాణక్యుడే బ్రతికి ఉంటే, మీ రాజనీతికి ఆయన కూడా ఖంగుతినేవాడని ఆమె అన్నారు. చాలా సింపుల్‌గా ప్రియాంకా వ్యాఖ్యలు చేయడంతో అమిత్ షా నిజంగానే నవ్వేశారు.ఆ వ్యాఖ్యలపై ఆయన ఎటువంటి అభ్యంతరాన్ని వ్యక్తం చేయలేదు.మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువచ్చిన వైనాన్ని ప్రస్తావిస్తూ ప్రియాంకా ఆ వ్యాఖ్యలు చేశారు. అంతా ప్లాన్ చేసి ఇప్పుడు నవ్వుతున్నారని, అంటే ఆయన తనతో ఏకీభవిస్తున్నారని కాంగ్రెస్ నేత పేర్కొన్నారు. చాణక్యుడు అనడంతో అమిత్ షా నవ్వుతూ కనిపించారు. ప్రస్తుతం ఉన్న 543 సీట్లపై ఎందుకు మహిళా రిజర్వేషన్ ఇవ్వడం లేదని ఆమె అడిగారు.



# 'కాంగ్రెస్ పార్టీలో దళితులకు అన్యాయం'

## రాజ్యాంగ, నామినేటెడ్ పదవులు ఇవ్వకపోవడంపై అసంతృప్తి

దామరచర్ల, ఏప్రిల్ 17 : కాంగ్రెస్ పార్టీ దళితులకు అన్యాయం చేస్తుందని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో దళితులకు జరుగుతున్న అన్యాయంపై దళిత సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా దామరచర్లలో ఆ సంఘం నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. దీనికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇతర సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దామరచర్ల మండల నామినేట్ పదవిలో దళితులకు ఈ రోజుకి ఎలాంటి పదవులు దక్కలేదన్నారు. దామరచర్ల మండలం ఏర్పడి సుమారు 40 సంవత్సరాలు దాటినప్పటికీ ఇప్పటికీ ఎస్సీలకు నామినేట్ పదవిలో గాని రాజ్యాంగ పదవి గాని కేటాయించక పోవడం దురదృష్టకరమన్నారు. అన్ని పదవుల్లో అగ్ర వర్ణాలకే ప్రాధాన్యత దక్కుతుందని



జనాభాలో 18 శాతం ఉన్న దళితులకు పదవులు రాలేదనీ, రాజ్యాంగ పరంగా దక్కాల్సిన పదవులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రాబోవు నామినేట్ పదవులలో, రాజ్యాంగ పదవులలో అనగా ఎంపీపీ, జడ్పిటీసి పదవుల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ విషయమై కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, పార్టీ అధిష్టానం కడా ఆలోచన చేయాలని కోరారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండలంలో దళిత సంఘం నాయకులు కొమ్ము దాసు, ఆకారపు గోపాల్ మాజీ సర్పంచ్ భైరం నర్సయ్య గారు, మహంకాళి రాజేష్, సందాల శంభయ్య, తాళ్లపల్లి విజయ్, పోలేపల్లి ఉదయ్ , వట్టపు ఉదయ్, బీసీ సంఘం నాయకులు పగిడి జడయ్య యాదవ్ అల్లం నాగరాజు, ఎస్కే గాలిబ్,బలుగూరి విజయ్ కుమార్ కలకొండ హరీష్, కోట రాజు, ఎర్ర మాద కుమార్, మంజుల శ్రీకాంత్, చిలుకూరు అశోక్, సతీష్ కుమార్, కోట చంద్రబాబు,కుక్కల గోపి, కొమ్ము సాయి, తాళ్లపల్లి దావీదు, తదితరులు పాల్గొన్నారు

# పోలేపల్లి రాంనగర్ గేట్ సమీపంలో లారీని ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి



మాల్, ఏప్రిల్ 17 : నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గేట్ సమీపంలో హైదరాబాద్- నాగార్జునసాగర్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు లారీని ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లేపల్లి నుండి హైదరాబాద్ వైపు టీఎస్ 06 ఎఫ్ సి 1728 నెంబర్ గల కారులో ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో హైదరాబాద్ నుండి మల్లేపల్లి వైపు వెళ్తున్న టి ఎస్ 04 ఏ ఆర్ 23 72 లారీని చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గేట్ సమీపంలో కారు బలంగా ఢీకొనడంతో కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెంది కారులోనే ఇరుక్కుపోయాడు. మరో వ్యక్తికి గాయాలు కావడంతో మాల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# 'పెండింగ్ బకాయిలను సత్వరం విడుదల చేయాలి'

## సర్కారు వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ ఉద్యోగుల నిరసనతెలంగాణ సమాచారం



ఖమ్మం రూరల్, ఏప్రిల్ 17 : ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను సత్వరం విడుదల చేయాలని ఖమ్మం రూరల్ మండలం ప్రభుత్వ ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భోజన విరామ సమయంలో రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగులు, ఉపాధి హామీ పథకం, ఐకెపి, విద్యాశాఖ తదితర శాఖలకు చెందిన ఉద్యోగులు ప్లకార్డ్స్ ధరించి నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగి రెండేళ్లు గడిచినప్పటికీ నూతన పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయడం లేదన్నారు. ఈ రెండేళ్ల కాలంలో అనేకమంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందినప్పటికీ వారికి రావాల్సిన ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు మధ్యాహ్న భోజన సమయంలో నిరసన చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం ఉద్యోగుల ఇబ్బందులను పరిగణనలకు తీసుకుని సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. జూన్ 2వ తేదీలోగా ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలని, లేనియెడల ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలతో పాటు పెన్‌డౌన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నేత గంట రవీంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శ్రీదేవి, ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ పద్మావతి, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పీజీ వైద్య విద్యార్థి అనుమానాస్పద మృతి.. సమగ్ర విచారణ జరపాలని మాజీ మంత్రి డిమాండ్

మహబూబ్ నగర్ : జడ్చర్ల మండలం పలుగుగడ్డ తండాకు చెందిన పీజీ వైద్య విద్యార్థి సురేష్ మృతి పట్ల మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తీవ్రవిచారం వ్యక్తం చేశారు. పలుగుగడ్డ తండాలో సురేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి మాజీ మంత్రి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎంతో కష్టపడి చదివి ఉస్మానియాలో పీజీ సీటు సాధించిన సురేష్ అనుమానాస్పదంగా మృతి చెందడం బాధాకరం అన్నారు. పేద గిరిజన విద్యార్థి చనిపోతే మెడికల్ కాలేజ్ సిబ్బంది,ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి ఈ ఘటన నిదర్శనమని మండిపడ్డారు.సురేష్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.సురేష్‌కు ఎస్వీఎస్ కాలేజ్ లో ఎంబీబీఎస్ సీటు వచ్చిన సందర్భంలో అభినందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.



ప్రజాగళం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### కార్పొరేట్ ప్రపంచంలో భద్రతా లోపాలు..

ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్నాయి.. ఐపీఎల్ సీజన్ జరుగుతోంది.. గల్ఫ్ శాంతి చర్చలు చర్చనీయాంశంగా మారాయి. నాసిక్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్)లో సహోద్యోగులు తమను బెదిరించి, లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఎనిమిది మంది మహిళలు ఆరోపించారు.నిందితుల పై వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదుచేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటివరకు 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నిందితుల్లో టీసీఎస్‌లో పనిచేసే హెచ్ఆర్ ఉద్యోగులు, డెలివరీ పార్ట్‌నర్లు, ఇతర ఉద్యోగులు ఉన్నారు.బలవంతం చేయడం, లైంగిక వేధింపులు, పెళ్లి పేరుతో మోసం చేయడం, మతపరమైన మనోభావాలను దెబ్బతీయడం వంటి అనేక ఆరోపణలను బాధితులు చేశారు.ఈ కేసులో ఒక మహిళతో సహా మొత్తం ఏడుగురిని అరెస్టు చేశారు, మరో నిందితురాలు పరారీలో ఉన్నారు. అరెస్టు అయిన ఉద్యోగులను కంపెనీ సస్పెండ్ చేసింది. తనిఖీల్లో సహకరిస్తున్నామని కంపెనీ ఒక ప్రకటనలో పేర్కొంది .ఈ కేసులో నమోదైన మొదటి ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు తీవ్ర ఆరోపణలు చేశారు. బాధితురాలికి 2022లో నిందితుడితో పరిచయం ఏర్పడింది. నిందితుడు ఆమె స్నేహితుడే. ఇద్దరూ ఒకే కాలేజీలో చదువుకున్నారు, తరచుగా కలుస్తుండేవారు. తాను పనిచేస్తున్న కంపెనీలోనే ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తానని నిందితుడు హామీ ఇచ్చారు2022 జులైలో శారీరక సంబంధం కోరుతూ ఆ మహిళపై నిందితుడు ఒత్తిడి తెచ్చారు. అభ్యంతరం తెలపడంతో పెళ్లి ప్రతిపాదన తెచ్చారు. ఆలోచించి తన నిర్ణయం చెబుతానని ఆమె బదులిచ్చారు.అయితే, కాలేజీ అయిపోయిన తర్వాత తరచూ ఆమెను కలవడానికి పిలిచేవారు. డిగ్రీ పూర్తయిన తర్వాత తను పనిచేసే టీసీఎస్ కంపెనీలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని నిందితుడు సూచించారు. ఆపై ఆమె కంపెనీలో అసోసియేట్ పోస్టుకు ఎంపికయ్యారు.ఒకే కంపెనీ కావడంతో అక్కడ కూడా వారు తరచుగా కలుస్తూ ఉండేవారు.ఈ కంపెనీలోనే నిందితుడికి పరిచయమున్న ఒక పురుష, ఒక మహిళా ఉద్యోగితో బాధితురాలికి పరిచయం ఏర్పడింది.వీరు నలుగురు తరచూ కలిసి ఉండేవారు. క్యాంటీన్‌కు లేదా బయట తిరగడానికి కలిసి వెళ్లేవారు. ఈ సమయంలో నిందితుడు, మిగిలిన ఇద్దరు కలిసి బాధితురాలితో 'నీ మతం చెడ్డది, మా మతం మంచిది' అని చెబుతుండేవారు. ఆమె మతం గురించి చెడుగా మాట్లాడేవారు.2024 ఆగస్టులో నిందితుడు ఈ బాధితురాలిని ఒక రిసార్ట్‌కు తీసుకువెళ్లి అక్కడ బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకున్నారు.ఆ తర్వాత వారిద్దరి సంబంధం గురించి కుటుంబ సభ్యులకు చెబుతానని బెదిరిస్తూ ఆయన కంపెనీ స్నేహితుడు కూడా బాధితురాలిని నుంచి శారీరక సంబంధం కోరారు.ఇద్దరు పురుష స్నేహితులు కలిసి, బాధితురాలి మతం చెడ్డదని, వారి మతాన్ని స్వీకరించాలని చెబుతుండేవారు. దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడానికి ప్రయత్నించేవారు. ఈ క్రమంలోనే ఆమెతో సాన్నిహిత్యం పెంచుకోవడానికి కూడా ప్రయత్నిస్తుండేవారు.తర్వాత 2026 ఫిబ్రవరిలో ఒక మహిళ నుంచి బాధితురాలికి ఫోన్ వచ్చింది. ఆ మహిళ నిందితుడి భార్య అని, వారికి ఇద్దరు పిల్లలున్నారని తెలిసింది.దీంతో, "మొదటి భార్య ఉండగా నన్ను ఎందుకు మోసం చేశావు?" అని నిందితుడిని బాధితురాలు ప్రశ్నించారు. దానికి నిందితుడు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. "నీతో పెళ్లికి నాకెప్పుడూ ఆసక్తి లేదు" అన్నారాయన.ఇలా నిందితుడు, ఆయన స్నేహితుడు, మరో మహిళా ఉద్యోగి కలిసి బాధితురాలి మతపరమైన మనోభావాలను కూడా దెబ్బతీశారు.నిందితుడు మొదటి పెళ్లిని దాచిపెట్టి, అబద్ధం చెప్పి, పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి బాధితురాలితో శారీరక సంబంధం పెట్టుకున్నారు. పదేపదే లైంగిక వేధింపులకు గురిచేశారు.డెలివరీ పార్ట్‌నర్‌గా ఉన్న నిందితురాలిపై వచ్చిన ఆరోపణలను ఆమె తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. వారు స్పందించగానే ఈ కథనాన్ని అప్‌డేట్ చేస్తాం.ఇదే సమయంలో ప్రముఖ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ కార్యాలయంలో 2020 నుంచి సాగుతున్న లైంగిక వేధింపులు, బలవంతపు మతమార్పిడి యత్నాలు బయటపడ్డాయి. ఇవి ఇప్పుడు ఐటీ ఉద్యోగాలు చేసే యువతుల తల్లిదండ్రుల్లో గుబులు రేపుతున్నాయి. ఉద్యోగ అవకాశం చూపి యువతులను లొంగదీసుకోవడం, మతపరమైన వేధింపులకు గురిచేయడం, సామూహిక అత్యాచారాలు జరగడం వంటి ఘోరాలు వెలుగుచూశాయి.ముంబై పోలీసులు 40 రోజుల పాటు రహస్య ఆపరేషన్ నిర్వహించి ఈ ఘోరాన్ని బయటపెట్టారు. ఏడెనిమిది మంది మహిళా పోలీసులను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా టీసీఎస్‌లో చేర్పించి, హెచ్ఆర్ విభాగంలో పనిచేసే మహిళా ఉద్యోగిని ట్రాప్ చేశారు. వాట్సాప్ గ్రూపులు, మతపరమైన సందేశాలు, బాధితుల వాంగ్మూలాలు ఆధారంగా ఆరుగురు పురుష ఉద్యోగులు, ఒక మహిళా హెచ్ఆర్ అధికారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఆసిఫ్ అన్సారీ, షఫీ షేక్, దానిష్, షారుఖ్ ఖురేజీ, రెజా రహ్మాన్, తౌసీఫ్ అత్తర్ ఉన్నారు. వీరు కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ నడుపుతూ, హిందూ యువతులను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి, పెళ్లి చేసుకుంటామని మాటిచ్చి, లైంగికంగా వేధించారు. హిందూ దేవుళ్లపై అసభ్యకరంగా మాట్లాడడం, రంజాన్‌లో రోజా పాటించమని బలవంతం చేయడం, బీఫ్ తినిపించడం వంటి ఘోరాలు జరిగాయి.ఒక హిందూ యువతి ఇంజినీరింగ్ పూర్తి చేసి టీసీఎస్‌లో చేరింది. సీనియర్ ఉద్యోగి ఆమెపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. తర్వాత ఆమెకు మెహరీన్ అనే మహిళ ఫోన్ చేసి, ఆ ఉద్యోగి వివాహితుడని, తాను అతని భార్యనని తెలిపింది. కంపెనీలోని ఇంటర్నల్ కంప్లైంట్ సిస్టమ్‌లో ఫిర్యాదు చేసినా, ముస్లిం అధికారి 'ఇవన్నీ కామన్' అని తోసిపుచ్చారు. చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘోరం బయటపడింది.

# నేషనల్ బ్రాండ్ గా రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 17, తెలంగాణ రాజకీయ యవనికపై ఉవ్వెత్తున ఎగసిన కెరటం రేవంత్ రెడ్డి. ఇప్పుడు ఆ కెరటం కేవలం గండిపేట పరిధిలోనే ఆగకుండా, యమునా తీరం వరకు తన ప్రభావాన్ని చూపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే, కాంగ్రెస్ పార్టీలో ఆయన ఒక 'నేషనల్ బ్రాండ్'గా అవతరించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు కేవలం ఒక రాష్ట్ర నాయకుడు కాదు.. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయ దిశను నిర్దేశించే వ్యూహకర్తగా అవతరిస్తున్నారు. ఆయన అడుగులు, ఆయన వ్యాఖ్యలు, ఆయన ప్రతిపాదనలు ఇవన్నీ ఇప్పుడు నేరుగా జాతీయ రాజకీయ చర్చను ప్రభావితం చేస్తున్నాయి. గత రెండేళ్లలో ఆయన ప్రదర్శించిన దూకుడు, వాక్చాతుర్యం, ఆలోచనలో స్పష్టత, నాయకత్వ శైలి, రాజకీయ టైమింగ్ అన్నీ కలిసి అయ్యి ఆయనను కాంగ్రెస్‌లో మాస్టర్ మైండ్‌గా నిలబెట్టాయి.కాంగ్రెస్ పార్టీలో సాధారణంగా ఢిల్లీ నుంచి ఆదేశాలు రాష్ట్రాలకు అందుతాయి. కానీ, ఇప్పుడు సీన్ మారింది. హైదరాబాద్ నుంచి వెళ్తున్న ఒక ఆలోచన, ఒక నినాదం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి దిశానిర్దేశం చేస్తోంది. ఆ మార్పుకు కేరాఫ్ అడ్రస్ అనుముల రేవంత్ రెడ్డి. కేవలం తెలంగాణ ముఖ్యమంత్రిగానే కాకుండా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఒక శక్తివంతమైన వ్యూహకర్తగా, అజెండా సెట్టర్‌గా ఆయన ఎదుగుతున్న తీరు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.రాజకీయాల్లో ప్రత్యర్థి వేసే ఎత్తులకు సమాధానం చెప్పడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థి తన అజెండాపై మాట్లాడేలా చేయడం మరో ఎత్తు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సరిగ్గా ఇదే చేశారు. భారతీయ జనతా



పార్టీ 400 సీట్ల నినాదం వెనుక రాజ్యాంగ మార్పు కుట్ర ఉందనే అంశాన్ని ఆయన బలంగా తెరపైకి తెచ్చారు. ఈ ఒక్క పాయింట్ దేశవ్యాప్త చర్చకు దారితీసింది, సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దీనిపై వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిస్పందన రాజకీయాల నుంచి ప్రతిఘటన రాజకీయాలకు కాంగ్రెస్‌ను మళ్లించడంలో రేవంత్ రెడ్డి విజయం సాధించారు.విపక్షాల ఐక్యతలో రేవంత్ రెడ్డి పాత్ర కేవలం మాటలకే పరిమితం కాలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో తెలంగాణకు చెందిన మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి పేరును ప్రతిపాదించి, విభిన్న భావజాలం ఉన్న విపక్ష నేతలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ ఆయన డిప్లొమాటిక్ స్కిల్స్‌కు నిదర్శనం. ఇది ఆయనకు జాతీయ స్థాయి నేతలతో ఉన్న సత్సంబంధాలను, సమన్వయ కర్తగా ఆయనకున్న సామర్థ్యాన్ని చాటిచెప్పింది.తాజాగా నియోజకవర్గాల పునర్విభజన అంశం ఉత్తరాది–దక్షిణాది రాష్ట్రాల మధ్య పెద్ద అగాధాన్ని సృష్టించే ప్రమాదం ఉంది. ఇలాంటి సున్నితమైన సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ మోడల్' పార్టీ హైకమాండ్‌ను అమితంగా ఆకట్టుకుంది. జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికి అన్యాయం జరగకుండా, ప్రజాస్వామ్యబద్ధంగా సీట్ల కేటాయింపు ఎలా ఉండాలనే దానిపై ఆయన ఇచ్చిన క్లారిటీ, ఆయనలోని థింక్ ట్యాంక్‌ను బయటపెట్టింది.రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల తర్వాత కాంగ్రెస్ శ్రేణుల్లో అత్యంత క్రేజ్ ఉన్న నాయకుడిగా రేవంత్ రెడ్డి దూసుకుపోతున్నారు. కేరళ నుంచి మహారాష్ట్ర వరకు ఆయన సభలకు వస్తున్న స్పందన చూస్తుంటే, ఆయన ఇప్పుడు కేవలం ఒక ప్రాంతీయ నేత కాదు. స్థానిక సమస్యలను జాతీయ అంశాలతో ముడిపెట్టి, సామాన్యుడికి అర్థమయ్యేలా చెప్పే ఆయన వాక్చాతుర్యం పార్టీకి పెద్ద ఆస్తిగా మారింది.రాజ్యాంగ పరిరక్షణ, ఫెడరలిజం, సామాజిక న్యాయం అనే మూడు స్తంభాల మీద తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ నేరేటివ్‌ను నిర్మిస్తున్నారు. గ్రౌండ్ లెవల్ రాజకీయాల్లో ఎంత దూకుడుగా ఉంటారో, హైకమాండ్ గదుల్లో వ్యూహాల రచనలో అంతే నిశ్శబ్దంగా తన పని పూర్తి చేస్తారు. మునుపెన్నడూ లేని విధంగా ఒక దక్షిణాది ముఖ్యమంత్రి, ఏఐసీసీ విధాన నిర్ణయాల్లో ఇంతటి కీలక పాత్ర పోషించడం గమనార్హం. ఒకప్పుడు ఢిల్లీ కనుసన్నల్లో నడిచే నాయకులు ఉండేవారు. కానీ రేవంత్ రెడ్డి ఇప్పుడు ఢిల్లీకి దిశానిర్దేశం చేసే స్థాయికి ఎదిగారు. రేవంత్ రెడ్డి అనే బ్రాండ్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక నమ్మకం, ప్రత్యర్థులకు ఒక సవాల్!

# 22 శాతం మందికే లక్షపైన ఆదాయం

హైదరాబాద్, ఏప్రిల్ 17, తెలంగాణలో కులగణన రిపోర్టులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. రాష్ట్రంలోని 78 శాతం కుటుంబాలకు ఆదాయం ఏడాదికి రూ. లక్ష కంటే తక్కువగానే ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ వర్గాలు.. అగ్రవర్ణాల కంటే 3 రెట్లు వెనుకబడి ఉన్నాయని తేలింది. అదే సమయంలో మొత్తం 242 కులాలు ఉండగా.. అందులో 135 కులాలను అత్యంత వెనుకబడినవిగా గుర్తించారు.తెలంగాణలో కొన్ని రోజుల క్రితం నిర్వహించిన కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నివేదికలో రాష్ట్రంలో కులాలకు సంబంధించిన సమగ్ర సమాచారం బయటికి వచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో మొత్తం 3.55 కోట్ల మంది ప్రజలు ఉన్నారని వెల్లడించింది. అంతేకాకుండా కులాలకు సంబంధించి కూడా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అదే సమయంలో విద్య, ఆర్థిక రంగాల్లో చాలా కుటుంబాలు వెనుకబడి ఉన్నాయని ఈ రిపోర్టు తెలిపింది. తెలంగాణలోని మొత్తం 242 కులాల్లో 135 కులాలు అత్యంత వెనుకబడినవిగా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర జనాభాలోని 67 శాతం మంది ప్రజలు ఈ 135 కులాలకు చెందిన వారేనని వెల్లడైంది. ఇక రాష్ట్ర సగటు కంటే ఈ కులాలు ఎక్కువగా వెనుకబడి ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారింది.మరీ ముఖ్యంగా ఎస్టీల్లో 99 శాతం.. ఎస్సీల్లో 97 శాతం.. బీసీల్లో 71 శాతం మంది ప్రజలు.. తెలంగాణ రాష్ట్ర సగటు కంటే చాలా వెనుకబడి ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇక అగ్రవర్ణాలకు చెందిన 18 కులాలు రాష్ట్ర సగటు కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని సీబీఐ ర్యాంకింగ్స్ చెబుతున్నాయి. ఇక రాష్ట్రంలోని 78.2 శాతం కుటుంబాల సంవత్సర ఆదాయం రూ.లక్ష కంటే తక్కువగానే ఉన్నట్లు ఈ

### ప్రైవేటులో అగ్రవర్ణాల చదువులు.. ప్రభుత్వ బడుల్లో ఎస్సీ ఎస్టీలు

నివేదిక విస్తుపోయే నిజాలను బహిర్గతపరిచింది. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. అత్యధికంగా ఎస్టీల్లో 88.2 శాతం.. ఎస్సీల్లో 86.2 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గిపోతున్నాయని వెల్లడైంది.అదే సమయంలో రాష్ట్రంలోని అగ్రవర్ణాల కంటే ఎస్సీ, ఎస్టీలు మూడు రెట్లు ఎక్కువగా వెనుకబడి ఉన్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఇక బీసీలు కూడా అగ్రవర్ణాల కంటే 2.7 రెట్లు వెనుకబడి ఉన్నారని పేర్కొంది. ఇక అగ్రవర్ణాల్లో కూడా దాదాపు సగం మంది అంటే 43.8 శాతం కుటుంబాలు మాత్రమే లక్ష కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగి ఉన్నాయని తేలింది. ఏడాదికి రూ.5 లక్షల కంటే అధిక ఆదాయం ఉన్నవారిలో అగ్రస్థానంలో 13.2 శాతంతో అగ్రవర్ణాలు ఉండగా.. ఎస్సీ, ఎస్టీలు కేవలం 2.1 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. ఆదాయపు పన్ను కడుతున్న వారిలో 23.5 శాతం మంది అగ్రవర్ణాలకు చెందిన వారే కావడం గమనార్హం.సామాజిక వర్గాల మధ్య వ్యత్యాసాలు విద్యారంగంలో కూడా ఉన్నాయని ఈ నివేదిక తెలిపింది. అగ్రవర్ణాలకు చెందిన వారిలో 34 శాతం మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారు. అదే సమయంలో ఎస్సీల్లో 15 శాతం, ఎస్టీల్లో కేవలం 13 శాతం మంది మాత్రమే ప్రైవేటు బడుల్లో విద్యను అభ్యసిస్తున్నారు. డిప్లొమా అంతకంటే ఎక్కువ ఉన్నత విద్య చదువుతున్న వారిలో 57 శాతంతో అగ్రవర్ణాలు ముందుండగా.. 31 శాతంతో ఎస్టీలు వెనుకబడి ఉన్నారని వెల్లడైంది. ఇక ఇంగ్లీష్ మీడియం చదువుల్లోనూ 66 శాతంతో అగ్రవర్ణాలు ముందంజలో ఉండగా.. ఎస్టీలు 36 శాతానికే పరిమితమయ్యారు.

# జగిత్యాలలో గురుశిష్యుల మధ్య పోరు

కరీంనగర్, ఏప్రిల్ 17, (న్యూస్ పల్స్)కాంగ్రెస్ సీనియర్ నేత.. నాలుగు దశాబ్దాలుగా ఆ పార్టీలో కొనసాగిన కురవృద్ధుడు.. శేష జీవితం ప్రశాంతంగా గడుపుతానని ప్రతీ ఎన్నికల్లో ఇవే నాకు చివరి ఎన్నికలు అంటూ ప్రకటిస్తూ.. ఓటమి చవి చూస్తున్న జీవన్‌రెడ్డి.. ఇటీవలే హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. బీఆర్ఎస్ నుంచి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచిన సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరడం జీవన్‌రెడ్డి జీర్ణించుకోలేదు. పార్టీ మార్పిడి నిర్ణయం జగిత్యాల జిల్లా రాజకీయాల్లో భూకంపాన్ని సృష్టించింది. 1990 నుంచి జిల్లాలో ఆయన ప్రభావం ఎమ్మెల్యే టికెట్ల నుంచి మంత్రి పదవుల వరకు విస్తరించింది. ఈ చర్యతో స్నేహితులు విడిపోతూ, ప్రత్యర్థులు బలపడుతున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో ఎన్నికల్లో విజయవంతమైన అనేక మంది ఇప్పుడు కొత్త మార్గాలు వెతుకుతున్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు తాజా రాజకీయ పరిణామాలు సంక్లిష్టంగా మారాయి. జీవన్ రెడ్డిని గురువుగా గౌరవించి, 2018 ఎన్నికల్లో ఆయన సపోర్ట్‌తో విజయం సాధించిన లక్ష్మణ్‌కుమార్ ఇప్పుడు పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు గురువుపై విమర్శలు చేయాల్సి వచ్చింది. గురువు మార్గదర్శనాన్ని వదులుకుని పార్టీకి లాయల్టీ చూపితే, స్థానిక ప్రజల సపోర్ట్‌లో లోటు పడవచ్చు. లేకపోతే, పార్టీలో స్థానం కోల్పోయే ప్రమాదం. ఈ సంక్లిష్ట పరిస్థితి అడ్లూరి రాజకీయ కెరీర్‌ను మలుపు తిప్పుతోంది.జీవన్‌రెడ్డి చర్య జగిత్యాలలో అధికార పద్ధతులను కుదిపిస్తోంది. బీఆర్ఎస్ ఈ విభేదాలను ఉపయోగించుకుని, స్థానిక అసంతృప్తి వర్గాలను తనవైపు మళ్లించుకుంటోంది. బీజేపీ కూడా కొత్త మైదానాలు తెరుస్తోంది. గత ఎన్నికల్లో జీవన్ ప్రభావంతో కాంగ్రెస్ బలపడినా కొన్ని మండలాలు ఇప్పుడు అనిశ్చితంలో ఉన్నాయి. వీటిని తనవైపు తిప్పుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో రాయికల్ మున్సిపాలిటీలో బీజేపీ పట్టు సాధించడమే ఇందుకు నిదర్శనం.గురు?శిష్యుల మధ్య ఈ ఉద్రిక్తత ఓ పూర్తి రాజకీయ యుద్ధానికి దారితీస్తుందా అనేది కీలక ప్రశ్న. జీవన్ రెడ్డి కొత్త పార్టీలో బలపడి, స్వతంత్ర అభ్యర్థులను ప్రోత్సహిస్తే, అడ్లూరి వర్గాలు విడిపోతాయి. అయితే, రహస్య సమావేశాల ద్వారా సమాధానం కనుక్కుంటే, జిల్లా రాజకీయాలపై అడ్లూరి పట్టు సాధించే అవకాశం ఉంటుంది.మంత్రిగా ఉన్న నేపథ్యంలో ఆయన నిర్ణయాలు ఇప్పుడు పార్టీకి దిశానిర్దేశం కానున్నాయి.

# సైబర్ నేరగాడి అరెస్టు

హైదరాబాద్,సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లో నమోదైన డిజిటల్ అరెస్ట్ లో నిందితుడిని అరెస్ట్ చేశామని సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ వెల్లడించారు. నిందితుడు గజర్ల అవినాష్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 12 లక్షలు రికవరీ చేశాం. నిందితుడు సదానందం అనే బాలానగర్ కు చెందిన వృద్ధుడిని డిజిటల్ అరెస్ట్ చేసి 42 లక్షలు కొట్టేశాడు. 15 రోజులు పాటు డిజిటల్ అరెస్ట్ చేసి 42 లక్షలు నాలుగు మ్యూల్ అకౌంట్ ల్లోకి ట్రాన్స్ఫర్ చేశారు. నిందితుడు అవినాష్ డేటా ఎంట్రీ జాబ్ కోసం కంబోడియా వెళ్ళాడు. అక్కడ భారతీయులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడిన నెట్వర్క్ చేరాడు. తర్వాత తానే స్వయంగా కంబోడియా నుండే సైబర్ మోసాలు చేయడం మొదలు పెట్టాడు. ఫిబ్రవరిలో బాలానగర్ లో ఉండే వృద్ధుడికి కాల్ చేసి మొబైల్ నెంబర్ పై 17 కేసులు ఉన్నాయని భయపెట్టాడు. సీనియర్ సిటిజన్ కాబట్టి ఇంట్లో విచారణ చెయ్యాలి అని భయపెట్టాడు. వీడియో కాల్ లో విచారణ పేరుతో మరో వ్యక్తి వచ్చి మీ మొబైల్ నెంబర్ అనేక వివాదంలో ఇరుక్కుంది అని భయపెట్టాడు . ఇలా బెదిరించి ఆ వృద్ధుడి వద్ద 42 లక్షలు నాలుగు అకౌంట్ లోకి మళ్ళించారు. కంబోడియాలో ఉంటూ అక్కడ వాళ్ళు కళ్ళుగప్పి నిందితుడు అవినాష్ బాధితుడి డబ్బును తెలంగాణ ఏపీలో ఉన్న మ్యూల్ అకౌంట్ లోకి మళ్ళించారు. ఇదే కేసులో భాగంగా వైజాగ్, బాంబే కు వెళ్ళాము.. అంతకుముందు ఇదే కేసులో నలుగురిని అరెస్ట్ చేశాము. వారిని భిన్న కోణాల్లో విచారిస్తే అవినాష్ విషయం తెలిసింది. మార్చిలో అవినాష్ ఇండియాకు వచ్చాడు.. చాకచక్యంగా అతన్ని అరెస్ట్ చేశాము. అరెస్ట్ సమయంలో కమిషన్ కింద అతను తీసుకున్న 12 లక్షలు కూడా స్వాధీన చేసుకున్నాం..నిందితుడిపై మరికొన్ని కేసులు కూడా ఉన్నాయని అన్నారు. డిజిటల్ అరెస్ట్ లో నిందితుడిని అరెస్ట్ చేసి అతని వద్ద డబ్బును సీజ్ చేయడం ఇది మొదటి సారి..డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు.. ఇలాంటి మోసాల పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలని అయన అన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా జన్మదిన వేడుకలు ...

నిజామాబాద్ ఏప్రిల్ 17(: నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గుప్తా జన్మదిన వేడుకలు నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని నగర బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి గణేష్ బిగాల కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.గణేష్ బిగాల జన్మదినం సందర్భంగా ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని ఎల్లమ్మ గుట్ట కమాన్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించి, ప్రయాణికులకు మరియు స్థానిక ప్రజలకు చల్లని తాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే కోటగల్లి లో చింతకాయల రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా నిజామాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో నాయకులు, డివిజన్ ఇంచార్జులు, కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గణేష్ బిగాల కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్,మాజీ నుడ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్ ఠాకూర్,నవీద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ కి చిక్కిన అబ్కారి అవినీతి చేప

నిజామాబాద్ , ఏప్రిల్ 17(ప్రజాగళం):అవినీతి మత్తులో కూరుకుపోతున్న అబ్కారి శాఖకు ఏసీబీ రైడ్ పెద్ద షాక్ కు గురిచేసింది. ఏకంగా ఎక్సైజ్ శాఖలోని సీఐ స్థాయి అధికారి ఏసిబికి చిక్కడం ఉమ్మడి జిల్లాను కుదిపేసింది.కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఏసీబీకి చిక్కారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఓ కల్లు దుకాణాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా నడుపుకునేందుకు సీఐ రూ. 2 లక్షలు డిమాండ్ చేశారు. దాంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా శుక్రవారం సీఐ అద్దెకు ఉంటున్న ఇంట్లో బాధితుడి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. దాంతో అతని ఇంట్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. సీఐ బ్యాగులో అదనంగా లెక్క చూపని రూ. 45,760 నగదును కలిగి ఉండడంతో వాటిని కూడా ఏసీబీ సీజ్ చేసింది. నిందితుడిని అరెస్టు చేసి హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. ఎవరైనా అధికారులు లంచం డిమాండ్ చేస్తే టోల్-ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ 9440446106 లేదా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ సంఘటనతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖలో అలజడి మొదలైంది. ఇటీవల ఈ శాఖలో అనేకమైన అవినీతి ఆరోపణలు వినబడుతుండడంతో ఇంకా ఎంతమంది చిక్కుతారోనని భయాందోళనలకు గురవుతున్నారు.




# స్పోర్ట్స్ న్యూస్

## టీ20 ప్రపంచ కప్: క్రికెట్ కెనడాపై ఫిక్సింగ్ ఆరోపణలు.. చర్యలకు దిగిన ఐసీసీ!




టీ20 ప్రపంచ కప్ 2026లో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై అద్భుత ప్రదర్శన చేసి వరుసగా రెండోసారి కప్పును ముద్దాడింది. అయితే ఈ మెగా టోర్నీ ముగిసి నెలన్నర రోజులు దాటినప్పటికీ ఓ అంశం ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అదే గ్రూప్ స్టేజిలో కెనడా-న్యూజిలాండ్ మధ్య జరిగిన మ్యాచ్. కివీస్ సూపర్ 8లోకి రావడమే కష్టమనే పరిస్థితి నుంచి అజేయంగా ఫైనల్‌కు దూసుకొచ్చింది. గ్రూప్ స్టేజిలో కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో కెనడా జట్టు ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. తాజాగా దీనిపై ఐసీసీ అవినీతి నిరోధక యూనిట్ దృష్టి పడింది.టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా గ్రూప్ స్టేజ్‌లో చెపాక్ వేదికగా కెనడా-న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో అనూహ్యంగా కెనడాపై కివీస్ ఘన విజయం సాధించి సూపర్ 8లోకి అడుగుపెట్టింది. ఆ పోరులో కెనడా క్రికెట్ బోర్డు ఫిక్సింగ్‌కు పాల్పడిందని ఆరోపిస్తూ ఇటీవల ఓ డాక్యుమెంటరీ పేర్కొంది. దానిపై ఐసీసీ విచారణ చేపడుతోందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. క్రికెట్ కెనడాకు సంబంధించిన వచ్చిన ఆరోపణలపై ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ ఆధ్వర్యంలో రెండు ఇన్వెస్టిగేషన్స్ టీమ్‌లు విచారణను మొదలుపెట్టినట్టు ఐసీసీ వర్గాలు పేర్కొన్నాయి.న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా వేసిన ఐదో ఓవర్ అనుమానాస్పదంగా మారిందని కెనడాకు చెందిన ఇన్వెస్టిగేటివ్ కార్యక్రమం 'ది ఫిఫ్త్ ఎస్టేట్' తెలిపింది. కేవలం టోర్నీకి మూడు వారాల ముందే బజ్వాను కెనడాకు కెప్టెన్‌గా బోర్డు నియమించింది. ఆ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లో 2 వికెట్లు కోల్పోయి కేవలం 35 పరుగులే చేసిన కివీస్.. బజ్వా వేసిన ఐదో ఓవర్లో 15 పరుగులు రాబట్టింది. అందులో ఒక నో బాల్, ఒక వైడ్ ఉండటం గమనార్హం. అక్కడి నుంచి మ్యాచ్ స్వరూపమే మారిపోయిందని సదరు డాక్యుమెంటరీ ఆరోపణ. అయితే ఇలాంటివాటిపై తమ ఏసీయూ ఇప్పటికిప్పుడు స్పందించే స్థితిలో లేదని ఐసీసీ తాత్కాలిక జీఎం ఆండ్రూ ఎఫ్‌గ్రేవ్ తెలిపారు. విచారణ తర్వాతే అసలు విషయం తేలుతుందని వెల్లడించారు. ఇక జట్టు ఎంపికకు సంబంధించి మాజీ కెనడా కోచ్ ఖుర్రమ్ చోహాన్ పాత్ర పైన కూడా విచారణ చేపట్టే అవకాశం ఉంది.ఫిబ్రవరి 17న చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత కెనడా జట్టు నిర్ణీత 20 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. ఓపెనర్ యువరాజ్ సమ్రా(110) సెంచరీ బాదాడు. లక్ష్య ఛేదనకు దిగిన కివీస్.. కేవలం 15.1 ఓవర్లలోనే ఆటను ముగించారు. గ్లెన్ ఫిలిప్స్(59×), రచిన్ రవీంద్ర(76×) అద్భుత ప్రదర్శనతో మ్యాచ్‌ను సులభంగా గెలిపించి సూపర్ 8లోకి అడుగుపెట్టారు.

## నా భర్త ఆరోగ్యంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.. వినోద్ కాంబ్లీ భార్య



భారత అగ్రశేణి క్రికెటర్ వినోద్ కాంబ్లీ ఆరోగ్యంపై గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఆయన స్నేహితుడు కాంబ్లీ ఆరోగ్యం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. వినోద్ కాంబ్లీకి మెదడులో రక్తం గడ్డ కట్టిందని.. త్వరలోనే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందని వైద్యులు చెప్పినట్టు ఆయన వెల్లడించారు. అయితే ఈ విషయంపై వినోద్ కాంబ్లీ భార్య ఆండ్రియా హెవిట్ స్పందించారు. కాంబ్లీ ఆరోగ్యంపై వస్తోన్న వార్తలను ఆమె ఖండించారు.'దేవుడి దయ వల్ల వినోద్ కాంబ్లీ బాగానే ఉన్నారు. ఇప్పుడిప్పుడే ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోంది. కాంబ్లీ ఆరోగ్యంపై ఎవరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అందులో నిజం లేదు. అవన్నీ ఎవరూ నమ్మొద్దు' అని ఆండ్రియా తెలిపారు. దీంతో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తలకు చెక్ పడినట్లైంది. 2024లో వినోద్ కాంబ్లీ కిడ్నీ సంబంధిత ఇన్ఫెక్షన్‌తో థానేలో ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. మితిమీరిన మద్యం, సిగరేట్లు తీసుకోవడం వల్లే ఆయన అనారోగ్యం బారిన పడినట్లు పలు నివేదికలు తెలిపాయి. ఆర్థికపరంగానూ ఇబ్బంది పడుతున్న కాంబ్లీకి టీమిండియా మాజీ క్రికెటర్లు అండగా నిలిచారు.

## ఐసీసీ సంచలన నిర్ణయం.. భారత్ లేకుండా టీ20 టోర్నీ

క్రికెట్ ప్రియులకు మరో క్రేజీ న్యూస్ వచ్చింది. జైషా నాయకత్వంలోని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. త్వరలో ఇంగ్లండ్ వేదికగా జరగనున్న మహిళల టీ20 ప్రపంచ కప్-2026కు ముందు ఓ సరికొత్త టోర్నీని ఐసీసీ ప్రకటించింది. ఈ కొత్త టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో ఉండనుంది. మహిళల కోసం ఐసీసీ ప్రకటించిన ఈ నయా టోర్నీకి టీ20 ఛాలెంజ్‌గా నామకరణం చేశారు.అసోసియేట్ దేశాలకు చెందిన జట్లకు తగిన గుర్తింపును కల్పించడమే లక్ష్యంగా ఈ టోర్నీని ఐసీసీ ప్రారంభించింది. అందుకే ఈ టోర్నమెంట్‌లో భారత్, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, వెస్టిండీస్, న్యూజిలాండ్, శ్రీలంక వంటి అగ్రశ్రేణి జట్లు పాల్గొనవు. ఈ టోర్నీ మొదటి సీజన్ రువాండాలోని కిగాలీ నగరంలో జరగనుంది. ఈ ఐసీసీ టీ20 ఛాలెంజ్ టోర్నీలో మొత్తం ఐదు జట్లు పాల్గొననున్నాయి.డబుల్ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో ఈ టోర్నీ ఏప్రిల్ 18 నుంచి మే 1 వరకు జరగనుంది. ప్రతి జట్టు ఇతర జట్లతో రెండేసి సార్లు తలపడుతుంది. గ్రూప్ దశలో ఒక్కో జట్టుకు 8 మ్యాచ్‌లు లభిస్తాయి. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు విజేతగా నిలుస్తుంది. ఈ ఐసీసీ మహిళల టీ20ఐ ఛాలెంజ్ తొలి ఎడిషన్ రువాండ(ఆఫ్రికా) , ఇటలీ(యూరప్), నేపాల్(ఆసియా), యూఎస్ఏ(అమెరికా), వనౌటు(ఈస్ట్ ఆసియా-పసిఫిక్) అనే ఐదు జట్ల మధ్య జరగనుంది .





## శ్రేయాస్ అయ్యర్ స్టన్నింగ్ క్యాచ్.. షాకైన సూర్య, రోహిత్..




ముంబై: శ్రేయాస్ అయ్యర్ తన ఫీల్డింగ్ స్కిల్స్‌తో అందరికీ షాకిచ్చాడు. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన ఫీల్డింగ్ చేశాడు. బౌండరీ వద్ద గాలిలోకి ఎగురుతూ క్యాచ్ పట్టిన అతను.. ఆ తర్వాత బంతిని మైదానంలోకి విసిరేసి తన జిమ్నాస్టిక్ స్కిల్స్ ప్రదర్శించాడు. ఈ ఘటన ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో జరిగింది. ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా లాంగ్ ఆఫ్ మీదుగా భారీ షాట్ కొట్టాడు. లాంగ్ ఆన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయస్ అయ్యర్ ఆ బంతిని అందుకునేందుకు వచ్చాడు. అయితే దాదాపు బౌండరీ దాటి సిక్సర్ వెళ్తున్న ఆ బంతిని అయ్యర్ ఎగిరి అందుకున్నాడు. బ్యాలెన్స్ కోల్పోతున్న సమయంలో సమయస్ఫూర్తిని ప్రదర్శించాడు. బంతిని మైదానంలోకి విసిరేశాడు. అక్కడ ఉన్న ఫీల్డర్ బార్ట్‌లెట్ ఆ క్యాచ్‌ను పూర్తి చేశాడు. స్కోరు బోర్డు లెక్కల్లో ఈ క్యాచ్ బార్ట్‌లెట్ ఖాతాలోకి వెళ్లినా.. అయ్యర్ ఫీల్డింగ్ మాత్రం హైలెట్‌గా నిలుస్తుంది.ఐపీఎల్ చరిత్రలోనే ఇదో అద్భుతమైన ఫీల్డింగ్ ఘట్టంగా పేర్కొంటున్నారు. అయితే ముంబై ప్లేయర్ల డగౌట్ ప్రాంతం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. అయ్యర్ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో అక్కడ కూర్చుకున్న ముంబై బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, రోహిత్ శర్మ షాకయ్యారు. క్షణాల్లో జరిగి పోయిన ఆ క్యాచింగ్ స్టంట్‌ను చూసి సూర్యకుమార్ నోరువెళ్లబెట్టాడు. ఇక రోహిత్ కూడా ఏంటా క్యాచ్ రీతిలో సంకేతం ఇచ్చాడు.

## గుజరాత్‌పై వరుణ్ చక్రవర్తి విజృంభణ చూస్తాం: కార్తిక్ త్యాగి



ఐపీఎల్2026లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్ జరగనుంది. రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు కేకేఆర్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. ఆ జట్టు ఖాతాలో ఉన్న ఏకైక పాయింట్ కూడా వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడం వల్ల వచ్చింది. అలానే ఈ సీజన్‌లో వరుణ్ చక్రవర్తి ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వడం లేదు. వికెట్ల కోసం అతడు పరితపిస్తున్నాడు. తాను బరిలోకి దిగిన మూడు మ్యాచుల్లోనూ భారీగానే పరుగులు సమర్పించాడు.గుజరాత్‌తో మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వరుణ్ చక్రవర్తిపై కేకేఆర్ యువ పేసర్ కార్తిక్ త్యాగి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అహ్మదాబాద్ పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందని.. ఈ మ్యాచ్‌లో వరుణ్ పుంజుకొంటాడని త్యాగి వ్యాఖ్యానించాడు. ప్రతి క్రికెటర్‌కూ క్లిష్టమైన దశ ఎదురవుతూనే ఉంటుందని, ఒక్కోసారి ప్రదర్శన మెరుగ్గా ఉన్నా.. పిచ్ పరిస్థితులు ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నాడు. ఇలాంటివాటి నుంచి నేర్చుకొనేందుకు అవకాశాలు లభిస్తాయని, మెరుగ్గా రాణించి అత్యుత్తమ బౌలర్‌గా మారేందుకు ఛాన్స్ ఉందని త్యాగి అన్నాడు.వరుణ్ చక్రవర్తి కూడా ఇదే దశలో ఉన్నాడనుకుంటున్నానని, గుజరాత్ మ్యాచ్ లో తప్పకుండా బలంగా పుంజుకొని వస్తాడని కార్తిక్ ఆశాభావం వ్యక్తం చేశాడు. కొన్నిసార్లు అదృష్టం కూడా కలిసి రాకపోవచ్చని, జట్టుగా తాము మరోసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపాడు. విజయం సాధించేందుకు తమ ప్రణాళికలను అమలు చేస్తామని త్యాగి వెల్లడించాడు.

## బుమ్రాకు అందుకే వికెట్లు రావడం లేదు: ఇర్ఫాన్ పఠాన్

ఐపీఎల్ 2026లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంకా వికెట్ల ఖాతా తెరవలేదు. కట్టుదిట్టంగా బంతులేసే బుమ్రా.. ఇప్పుడు భారీగా పరుగులు ఇచ్చేస్తున్నాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి.. ఇప్పటి వరకు ఒక్క వికెట్ కూడా తీయకపోవడం అభిమానులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. జట్టు కష్టాల్లో ఉంటే ఆదుకునే అతడు.. ఇప్పుడు ఇలా అవ్వడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. బుమ్రాకు ఏమైందంటూ అభిమానులు సోషల్ మీడియాలో తెగ చర్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుమ్రాకు టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ ఓ కీలక సూచన చేశాడు.'బుమ్రా బౌలింగ్‌కు వస్తున్నాడంటే వికెట్ పడుతుందనే అనుకుంటారు. అయితే ప్రస్తుతం అదే జరగడం లేదు. అతడి ఫామ్‌తో ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ బుమ్రా స్పీడ్ సగటు 130కిమీ మాత్రమే ఉంది. ఇక స్లో బంతులను కూడా ఇటీవల ఎక్కువగా సంధించాడు. దాదాపు 44శాతం ఇలాంటి బాల్స్ విసిరాడు. అంటే ప్రతి రెండు బంతుల్లో ఒకటి స్లో బాల్. అలా ఎందుకు వేస్తున్నాడు? అనే విషయాన్ని అతడు విశ్లేషించుకోవాలి. ఒకవేళ ఎక్కువ స్పీడ్‌తో బౌలింగ్ చేసి.. స్లో బంతులను తగ్గిస్తే వికెట్లు వస్తాయని అనుకుంటున్నా. ఇది చాలా సింపుల్ పరిష్కారం.బుమ్రాకు ప్రత్యేకంగా కోచింగ్ అవసరం లేదు. అయితే బౌలింగ్ తీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. వేగంగా బౌలింగ్ చేస్తూ.. అప్పుడప్పుడు స్లో బంతులను విసిరితే ప్రత్యర్థి బ్యాటర్లు ఇబ్బందిపడే అవకాశం ఉంటుంది' అని ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. గురువారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ బుమ్రా 4 ఓవర్లు వేసి 41 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.



# పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చుతున్నారా.. ఒక్కసారి ఇది తెలుసుకోండి.



నెయ్యి అనేది భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన భాగం. ఇది ఆహారం రుచిని పెంచడమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా కలిగి ఉంటుంది. పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల ఎదుగుదల , ఆరోగ్యానికి నెయ్యి ఎంతో ఉపయోగపడుతుంది. నెయ్యి దాని ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చూద్దాం.. నెయ్యిలోని పోషక విలువలు: నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. నెయ్యిలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధికి చాలా అవసరం. నెయ్యిలో విటమిన్ ం, విటమిన్ ఆ, విటమిన్ ఇ మరియు విటమిన్ ఐ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ ం కంటి చూపుకు, రోగనిరోధక శక్తికి , కణాల వృద్ధికి తోడ్పడుతుంది. విటమిన్ ఆ ఎముకల ఆరోగ్యానికి మరియు కాల్షియం శోషణకు ముఖ్యం. విటమిన్ ఇ ఒక యాంటీఆక్సిడెంట్, ఇది కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ ఐ రక్తం గడ్డకట్టడానికి అవసరం. నెయ్యిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. నూతన ఈవో, ఏఈవో - ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" పిల్లలకు నెయ్యి ప్రయోజనాలు: నెయ్యిలో ఉండే ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు పిల్లల మెదడు అభివృద్ధికి చాలా అవసరం. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతాయి. నెయ్యిలో ఉండే విటమిన్ ం, విటమిన్ ఇ మరియు యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి పిల్లలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది , ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్ ఆ ఎముకలను బలంగా చేయడానికి , కాల్షియం శోషణకు సహాయపడుతుంది. నెయ్యిలో కేలరీలు , కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లలకు తక్షణ శక్తిని అందిస్తాయి. నెయ్యి చర్మాన్ని మృదువుగా , తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. సన్నగా ఉన్న పిల్లలు ఆరోగ్యకరమైన బరువు పెరగడానికి నెయ్యి సహాయపడుతుంది. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "నేటినుండి వీరింటికి ధనలక్ష్మి.. దండోరా వేసి చెప్పిన గజకేసరి రాజయోగం" పిల్లలకు నెయ్యి ఎలా ఇవ్వాలి? పిల్లలు ఘనాహారం తినడం మొదలుపెట్టిన వెంటనే నెయ్యిని వారి ఆహారంలో చేర్చవచ్చు. 7 నెలల వయస్సు ఉన్న పిల్లలకు 3-4 చుక్కల నెయ్యిని ఆహారంలో కలపవచ్చు. 1 సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలకు 1 టీస్పూన్ నెయ్యిని ఆహారంలో కలపి తినిపించవచ్చు. నెయ్యిని అన్నం, పప్పు, కూరలు, రోటీ వంటి ఇతర ఆహార పదార్థాలలో కలిపి తీసుకోవడం మంచిది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చరిత్రలో చీకటి రోజు: పాపం మూట గట్టుకున్నారు" నెయ్యిని మితంగా ఇవ్వాలి. అధికంగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం , ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో, నెయ్యి పిల్లలకు పడకపోవచ్చు. అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలెర్జీలు ఉన్న పిల్లలకు నెయ్యి ఇచ్చే ముందు జాగ్రత్త వహించాలి. అపోహ లు-వాస్తవాలు: నెయ్యి ఆరోగ్యానికి హానికరం అనేది ఒక అపోహ మాత్రమే. వాస్తవంగా స్వచ్ఛమైన నెయ్యి ఆరోగ్యానికి మంచిది. నెయ్యిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు పెరగడానికి కారణమవుతుందని భావిస్తారు. కాని మితంగా తీసుకుంటే బరువు నియంత్రణకు సహాయపడుతుంది. పిల్లలకు నెయ్యిని మితంగానే అందించాలి. నెయ్యి పిల్లలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం మరియు సరైన వయస్సులో ప్రారంభించడం ముఖ్యం. ఏదైనా సందేహం ఉంటే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!

చాలామంది జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినకూడదు అని చెప్తూ ఉంటారు. మరి కొంతమంది జ్వరం వచ్చినప్పుడు చికెన్ తిన్నా ఏమీ కాదని, ఎలాంటి అనుమానాలు లేకుండా చికెన్ తినవచ్చునని చెబుతూ ఉంటారు. అయితే అసలు జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినొచ్చా? జ్వరంతో బాధపడుతున్న సమయంలో తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలా? వైద్యులు ఏం చెబుతున్నారు? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జ్వరం వస్తే నాన్ వెజ్ తినొచ్చా ? జ్వరంతో బాధపడుతున్న సమయంలో నాన్ వెజ్ ఆహారాల జోలికి వెళ్ళకూడదు. చికెన్, మటన్ వంటి వాటికి దూరంగా ఉండాలని




చాలామంది చెబుతూ ఉంటారు, ఇక వైద్యులు కూడా జ్వరం వచ్చిన సమయంలో ఈజీగా డైజెస్ట్ అయ్యే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. సాధారణంగా జ్వరం వచ్చిన సమయంలో మన శరీరంలో ఇమ్యూనిటీ బాగా తగ్గిపోతుంది, జీర్ణశక్తి కూడా మందగిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట "సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి." నాన్ వెజ్ తింటే ఈ సమస్యలకు ఛాన్స్ అందుకే వైద్యులు నాన్ వెజ్ ఆహారాల కంటే సులభంగా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలని సూచిస్తారు. ఇక జ్వరం వచ్చిన సమయంలో మాంసాహారాన్ని తీసుకుంటే లివర్ పని తీరు మందగిస్తుంది. దీంతో జాండీస్ అయ్యే అవకాశం కూడా ఉంది. అందుకే జ్వరం వచ్చిన సమయంలో పచ్చ కామెర్ల సమస్య రాకుండా ఉండడం కోసం మాంసాహారాన్ని తీసుకోకుండా ఉంటేనే మంచిదని వైద్యులు చెబుతారు. చికెన్ తినొచ్చు కానీ... అలా తింటే ప్రమాదం మాంసాహారం మాత్రమే కాదు ఆయిల్ తో కూడిన కొన్ని రకాల ఆహారాలను కూడా తీసుకోకూడదు. త్వరగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారాలను తినడం వల్ల అవి త్వరగా జీర్ణమై శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. ఇక నాన్ వెజ్ లో చికెన్ తినడం సురక్షితమే అయినప్పటికీ విపరీతంగా మసాలాలు దట్టించి చేసిన నాన్ వెజ్ కూరలు మంచిది కాదని అవి జ్వరం వచ్చిన సమయంలో ఆరోగ్యానికి మరింత హాని చేస్తాయని చెబుతున్నారు. ఇలా చికెన్ తింటే పర్లేదు.. కానీ జాగ్రత్త అయితే ఒకవేళ తినాలి అనుకుంటే చికెన్ ను ఉడికించుకొని సూపు లాగా చేసుకుని తాగితే మంచిది. ఇవి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అలా కాకుండా కూరల లాగా వండుకొని తినడం బాగా మసాలాలు వేసి వండుకొని తినడం జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. కనుక జ్వరం వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు నాన్ వెజ్ తినకుండా ఉంటేనే మంచిది.

# సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి.

కొంతమంది జన్యుపరంగా సన్నగా ఉంటారు. మరికొందరికి పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు, అధిక శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, కొన్ని ఆరోగ్య సమస్యలు (థైరాయిడ్, మధుమేహం) మొదలైన కారణాల వల్ల బరువు తక్కువగా ఉండవచ్చు. అయితే సన్నగా ఉన్నవారు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కేవలం కేలరీలు పెంచడం మాత్రమే కాకుండా, పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా బరువు పెరగవచ్చు. సన్నగా ఉన్నవారు బరువు పెరగడానికి తీసుకోవలసిన ఆహారాల గురించి వివరంగా తెలుసుకుందాం. బరువు పెరగడానికి పోషకాహారం యొక్క ప్రాముఖ్యత: బరువు పెరగాలంటే కేలరీలు ఎక్కువగా తీసుకోవాలి అనేది నిజం. కానీ, ఆ కేలరీలు జంక్ ఫుడ్ లేదా ప్రాసెస్ చేసిన ఆహారాల నుండి కాకుండా పోషకమైన ఆహారాల నుండి రావాలి. పోషకమైన ఆహారం కండరాల నిర్మాణం, ఎముకల బలం , మొత్తం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ంశ్రీబనీ ఖీవజీట "చలికాలంలో కళ్లమ్మట నీళ్లు కారుతుంటే ఇది తెలుసుకోండి" తినవలసిన ఆహారాలు: పాల ఉత్పత్తులు: పాలు ప్రోటీన్, కాల్షియం , విటమిన్ డి లకు గొప్ప వనరు. పెరుగు, చీజ్ , పనీర్ వంటి పాల ఉత్పత్తులు కూడా బరువు పెరగడానికి సహాయపడతాయి. పాలలో కేలరీలు , పోషకాలు అధికంగా ఉంటాయి. "రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి!" గుడ్లు: గుడ్లు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇతర పోషకాలు కూడా ఉంటాయి. గుడ్లను ఉడకబెట్టి లేదా ఆమ్లెట్‌గా తీసుకోవచ్చు. వెనుక : మాంసం ప్రోటీన్ , ఐరన్‌కు మంచి వనరు. చికెన్ , చేపలు మటన్ కంటే తక్కువ కొవ్వును కలిగి ఉంటాయి. మాంసాహారులు బరువు పెరగడానికి వీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు. పప్పులు , కాయధాన్యాలు: పప్పులు , కాయధాన్యాలు ప్రోటీన్, ఫైబర్, ఖనిజాలకు మంచి వనరులు. రాజ్మా, శనగలు, పెసలు వంటివి బరువు పెరగడానికి సహాయపడతాయి. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినివ "శరీరంలో ఆల్కహాల్ ఎంత సమయం ఉంటుంది.. మెదడు చేరితే డేంజరేనా?" నట్స్ , సీడ్స్ : నట్స్ , సీడ్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ , ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌గా లేదా మీ భోజనానికి జోడించవచ్చు. బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, అవిసె గింజలు వంటివి మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. పండ్లు : పండ్లలో విటమిన్లు, ఖనిజాలు ,ఫైబర్ ఉంటాయి. అరటిపండులో కేలరీలు అధికంగా ఉంటాయి. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కూరగాయలు : కూరగాయలలో విటమిన్లు, ఖనిజాలు , ఫైబర్ ఉంటాయి. బంగాళాదుంపలు, చిలగడదుంపలు కార్బోహైడ్రేట్‌లకు మంచి వనరులు.


# మూత్రం వస్తున్నా ఆపుకుంటున్నారా.. అయితే మీ కిడ్నీలు ఎంత డేంజర్‌లో పడతాయో తెలుసా?



మూత్రం వస్తున్నా ఆపుకుంటే కలిగే సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయి. చాలా మందికి ఏదో ఒక సందర్భంలో ఈ అనుభవం ఎదురై ఉంటుంది. ప్రయాణాల్లో ఉన్నప్పుడు, మీటింగ్‌లో ఉన్నప్పుడు లేదా మరేదైనా కారణం చేత మూత్రాన్ని ఆపుకోవడం అనివార్యం కావచ్చు. కానీ ఇది తరచుగా జరిగితే ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.మూత్రం ఎలా తయారవుతుంది?మన శరీరంలోని కిడ్నీలు రక్తాన్ని వడపోసి వ్యర్థ పదార్థాలను మరియు అదనపు నీటిని మూత్రంగా మారుస్తాయి. ఈ మూత్రం మూత్రాశయంలో నిల్వ చేయబడుతుంది. మూత్రాశయం నిండినప్పుడు, మెదడుకు సంకేతాలు వెళ్తాయి, అప్పుడు మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలుగుతుంది.రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి! మూత్రాన్ని ఆపుకుంటే కలిగే తక్షణ సమస్యలు:మూత్రాశయం నిండినప్పుడు కడుపులో నొప్పి కలుగుతుంది. మూత్రాశయం నిండినప్పుడు చాలా అసౌకర్యంగా ఉంటుంది. మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట కలగవచ్చు. ఇది ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకుంటే, తరువాత మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి లేదా మంట కలుగుతుంది."జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!"మూత్రాన్ని తరచుగా ఆపుకుంటే కలిగే దీర్ఘకాలిక సమస్యలు:యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (ఋఎ): మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకుంటే బ్యాక్టీరియా మూత్రాశయంలో వృద్ధి చెందుతుంది, దీనివల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీని వల్ల మూత్ర విసర్జన సమయంలో మంట వచ్చే అవకాశం ఉంది. తరచుగా మూత్ర విసర్జన చేయాలనే కోరిక ఉంటుంది. కడుపు నొప్పి, జ్వరం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కిడ్నీలో రాళ్లు: మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. మూత్రంలో ఉండే ఖనిజాలు స్ఫటికాలుగా మారి రాళ్లుగా ఏర్పడతాయి. చాలా అరుదైన సందర్భాల్లో, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల కిడ్నీల పనితీరు కూడా దెబ్బతినవచ్చు.''శొంఠి ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!"మూత్రాశయం బలహీనపడటం: తరచుగా మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రాశయం యొక్క కండరాలు బలహీనపడతాయి. దీనివల్ల మూత్రాన్ని నియంత్రించడం కష్టమవుతుంది. కొన్నిసార్లు, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రం ఆపుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు.మహిళల్లో ఎక్కువ ప్రమాదం:పురుషులతో పోలిస్తే మహిళల్లో ఋఎ వచ్చే ప్రమాదం ఎక్కువ. దీనికి కారణం మహిళల యూరెత్రా (మూత్ర నాళం) పురుషుల యూరెత్రా కంటే పొట్టిగా ఉండటం. దీనివల్ల బ్యాక్టీరియా మూత్రాశయంలోకి సులభంగా చేరుతుంది.ఎంతసేపు ఆపుకోవచ్చు?సాధారణంగా, ఆరోగ్యకరమైన వ్యక్తి కొన్ని గంటల వరకు మూత్రాన్ని ఆపుకోగలడు. కానీ ఇది వ్యక్తి యొక్క శరీరం, తీసుకునే నీటి పరిమాణం, ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయండి. రోజుకు తగినంత నీరు త్రాగండి. కెఫైన్ , ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.మూత్రాన్ని ఆపుకోవడం ఒక సాధారణ విషయంగా అనిపించవచ్చు, కానీ ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి, మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయడం చాలా ముఖ్యం. తరచుగా ఋఎ వస్తున్నా, మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట ఉన్నా, మూత్రం ఆపుకోలేకపోతే. కడుపులో లేదా వెన్నులో నొప్పి ఉంటే వైద్యుడిని సంప్రదించండి.

# చలిగా ఉందని అతిగా కాఫీ తాగుతున్నారా? డేంజర్ జోన్లో పడ్డట్టే!

అసలే చలికాలం. చలి తీవ్రతను తట్టుకోవడానికి చాలామంది విపరీతంగా కాఫీలు, టీలు తాగుతూ ఉంటారు. వణికించే చలిలో వేడివేడిగా ఉండే కాఫీ తాగితే ఆ మజాయే వేరు అని ఫీల్ అవుతూ ఉంటారు. అయితే కాఫీ తాగడం కొంతమేరకు మంచిదే అయినప్పటికీ, అతిగా తాగితే మాత్రం అనారోగ్యాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. కాఫీ ఎక్కువ తాగితే ఏం జరుగుతుంది? అధికంగా కాఫీ తాగితే ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి శరీరంలో ఏం జరుగుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. అధికంగా కాఫీ తాగితే కొన్ని రకాల సమస్యలు శరీరంలో వస్తాయి. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల ఎక్కువ సార్లు మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల శరీరం డిహైడ్రేట్ అవుతుంది. కాఫీ అధికంగా తాగే వారిలో ఛాతిలో మంట వంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" కాఫీ ఎక్కువ తాగితే దుష్ప్రభావాలు అధికంగా కాఫీ తాగడం మన జీర్ణవ్యవస్థ పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కాఫీలో ఉండే కెఫెన్ జీర్ణాశయంలో అధికంగా ఆమ్లాలు ఉత్పత్తి అయ్యేలా చేసి ఎసిడిటీ బారిన పడేస్తుంది. దీని కారణంగా ఛాతీలో అసౌకర్యం కలుగుతుంది. కెఫిన్ శరీరంలో అధికంగా చేరితే రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. కాఫీ తాగే వారు అధికంగా తాగకుండా ఉంటేనే మంచిది. హైబీపీ ఉన్నవారు ఎక్కువగా కాఫీ తాగుతున్నారా? హై బీపీ ఉన్నవారు ఎక్కువసార్లు కాఫీ తాగితే రక్తపోటు సమస్య పెరిగి దాని కారణంగా శరీరం పైన ప్రతికూల ప్రభావాలు వస్తాయి. ఇక అంతే కాదు మనం తినే ఆహారంలోని కాల్షియాన్ని మన శరీరం గ్రహించకుండా కెఫిన్ అడ్డుకుంటుంది. కాఫీ తాగిన తర్వాత గంటలోనే రక్తంలో కెఫీన్, అధికంగా చేరుతుంది. ఆ తర్వాత ఆరు గంటల పాటు మన రక్తంలోనే కెఫిన్ స్థాయిలు ఉంటాయి. కాఫీతో నిద్రలేమి సమస్య, డయాబెటిస్ రిస్క్ కాఫీ ని అధికంగా తాగడం వల్ల నిద్రలేమి సమస్య అంతేకాదు డయాబెటిస్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రక్తంలో అధికంగా కెఫిన్ చేరకుండా ఉండాలంటే కాఫీని ఎక్కువ తాగకుండా ఉండాలి. ఎవరైనా కాఫీ తాగాలనుకుంటే రోజుకు రెండు కప్పుల కన్నా ఎక్కువ కాఫీ తాగకుండా ఉండడమే మంచిది.






# పూరీ- సేతుపతి ప్రాజెక్ట్.. సైలెన్స్ కు కారణమేంటి?





: డేరింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం.. టాలీవుడ్, కోలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఆ సినిమాపై మొదటి నుంచే ఆసక్తి నెలకొంది. అయితే తాజాగా ఆ ప్రాజెక్ట్ పై నెలకొన్న సైలెన్స్ ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. 00:00 / 02:25 సినిమాలో విజయ్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుండగా, టబు, దునియా విజయ్ కుమార్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కొన్ని రోజుల క్రితం విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్ తో పాటు టైటిల్ ను అధికారికంగా ప్రకటించింది. అప్పటివరకు బెగ్గర్ అనే టైటిల్ ప్రచారంలో ఉన్నప్పటికీ, చివరికి స్లమ్ డాగ్.. 33 టెంపుల్ రోడ్ అనే పేరు ఖరారు చేసింది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో విజయ్ సేతుపతి పూర్తిగా భిన్నమైన గెటప్ లో కనిపించారు. బిచ్చగాడి వేషధారణలో, కళ్ళజోడు ధరించి, చేతిలో రక్తంతో తడిసిన కత్తి పట్టుకుని ఉన్న ఆయన లుక్ ఆకట్టుకుంది. బ్యాక్ గ్రౌండ్ లో చెల్లాచెదురుగా ఉన్న డబ్బు కట్టలు, పోస్టర్ కు మరింత ఇంటెన్స్ ఫీలింగ్ తీసుకొచ్చాయి. 'మురికివాడల నుంచి ఎవరూ ఆపలేని తుఫాను వస్తుంది' అనే క్యాప్షన్ కూడా షేర్ చేయడంతో సినిమాలో హీరో పాత్ర ఎంత రఫ్ గా ఉంటుందో అర్థమవుతోంది. అయితే సినిమాను పూరీ కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాథ్, చార్మి కౌర్ కలిసి నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై జేబీ నారాయణరావు కూడా సహనిర్మాతగా ఉన్నారు. యానిమల్ ఫేమ్ మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఆ సినిమా విడుదల కానుంది. ఇప్పటికే మూవీ షూటింగ్ గత ఏడాది జూలైలో ప్రారంభమై కేవలం ఐదు నెలల్లో పూర్తి అయినట్లు సమాచారం. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ముగిసినట్టు టాక్ వినిపిస్తోంది. అయితే అంత స్పీడ్ గా పనులు పూర్తయినా, చిత్ర యూనిట్ నుంచి వరుస అప్డేట్స్ లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ముఖ్యంగా విడుదల తేదీపై ఎలాంటి క్లారిటీ లేకపోవడం, ప్రమోషన్స్ ప్రారంభించకపోవడం అభిమానుల్లో సందేహాలు రేకెత్తిస్తోంది. ఇవాళ శస్త్రచికిత్స ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఎందుకు మౌనం పాటిస్తుందనే దానిపై ఇండస్ట్రీలో వివిధ రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొందరి అభిప్రాయం ప్రకారం... తమిళనాడు ఎన్నికల తర్వాత ప్రమోషన్స్ ప్రారంభించే ఆలోచనలో ఉన్నారట. మరికొందరు మాత్రం డిస్ట్రిబ్యూషన్, బిజినెస్ డీల్స్ పూర్తయ్యాకే ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నారని చెబుతున్నారు. ఏదేమైనా చిత్ర యూనిట్ త్వరలో స్పష్టత ఇస్తుందా? లేక మరికొంత కాలం సైలెన్స్ కొనసాగుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరేం జరుగుతుందో అంతా వేచి చూడాలి.



# బాహుబలి యానిమేషన్ మూవీ.. అప్పుడే ఇంటర్నేషనల్ లెవెల్ లో..

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన బాహుబలి ఫ్రాంచైజీ మరోసారి వార్తల్లో నిలిచింది. దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆ మూవీల తర్వాత, ఇప్పుడు అదే కథా ప్రపంచాన్ని యానిమేషన్ రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. బాహుబలి: ది ఎటర్నల్ వార్ పేరుతో రూపొందుతున్న ఆ యానిమేషన్ చిత్రం అప్పుడే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ సంచలనం సృష్టిస్తోంది. వరల్డ్ ఫేమస్ యానిమేషన్ వేడుకల్లో ఒకటైన ఎన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ కు ఎంపిక కావడం విశేషం. యానిమేషన్ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆ ఫెస్టివల్ లో స్థానం దక్కడం భారతీయ యానిమేషన్ సినిమాలకు గర్వకారణంగా నిలుస్తోంది. ఇప్పటి వరకు హాలీవుడ్, యూరోప్ దేశాల సినిమాలే ఎక్కువగా ప్రాధాన్యం పొందిన ఆ వేదికపై, బాహుబలి యానిమేషన్ చిత్రం చోటు దక్కించుకోవడం విశేషం. బాహుబలి సిరీస్ చిత్రాలు.. భారతీయ సినిమాకు కొత్త దిశ చూపించాయని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. లైవ్ యాక్షన్ సినిమాల రూపంలో ఇప్పటికే భారీ విజయాలు సాధించిన ఆ కథ.. ఇప్పుడు యానిమేషన్ రూపంలో మరింత విస్తరించనుంది. బాహుబలి: ది ఎటర్నల్ వార్ ద్వారా మాహిష్మతి సామ్రాజ్యానికి చెందిన కొత్త కథలు, పాత్రలు, యుద్ధ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని టాక్ వినిపిస్తోంది. ఆ యానిమేషన్ చిత్రానికి ప్రముఖ దర్శకుడు ఇషాన్ శుక్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన గతంలో రూపొందించిన యానిమేషన్ ప్రాజెక్టులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో.. బాహుబలి యానిమేషన్ చిత్రంపై కూడా మంచి అంచనాలు నెలకొన్నాయి. హై టెక్నికల్ వాల్యూస్ తో ఆ సినిమాను తెరకెక్కించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇక నిర్మాణ బాధ్యతలు ఆర్కా మీడియా



వర్క్స్ సంస్థతో పాటు రాజమౌళి టీమ్ నిర్వహిస్తోంది. బాహుబలి సిరీస్ ను నిర్మించిన అదే సంస్థ.. యానిమేషన్ రూపంలో కూడా అదే స్థాయి క్వాలిటీని అందించేందుకు కృషి చేస్తోంది. భారీ బడ్జెట్, మోడ్రన్ టెక్నాలజీతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మొత్తానికి ఫేమస్ ఫిల్మ్ ఫెస్టివల్ కు ఎంపికవ్వడంతో భారతీయ యానిమేషన్ రంగానికి అంతర్జాతీయ వేదికపై మరింత గుర్తింపు లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ంఇవాళ శస్త్రచికిత్స ఇప్పటివరకు బాలీవుడ్, టాలీవుడ్ లైవ్ యాక్షన్ సినిమాలు మాత్రమే ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందగా, ఇప్పుడు యానిమేషన్ రంగం కూడా అదే దిశగా అడుగులు వేస్తోంది. మొత్తానికి బాహుబలి: ది ఎటర్నల్ వార్ కేవలం ఒక యానిమేషన్ సినిమా మాత్రమే కాదు, భారతీయ కథలు ప్రపంచానికి పరిచయం చేసే మరో గొప్ప ప్రయత్నంగా నిలుస్తోంది. మరి ఆ చిత్రం ఫెస్టివల్ లో ఎలా మెప్పిస్తుందో, ఎలాంటి అవార్డులు సాధిస్తుందో అన్నది ఆసక్తికరంగా మారింది.

# కియారా ఆ రిస్క్ చేస్తుందా?

పాన్ ఇండియా లెవల్‌లో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా ఇప్పుడు కేవలం కంటెంట్ వల్లే కాదు, కాంట్రవర్సీ వల్ల కూడా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కియారా అద్వానీ చుట్టూ తిరుగుతున్న ఓ బోల్డ్ సీన్ వివాదం ఇండస్ట్రీలో పెద్ద డిబేట్‌కు దారి తీసింది.



ఇప్పటివరకు గ్లామర్ పాత్రల్లో కనిపించినా, ఎప్పుడూ ఒక లిమిట్‌లోనే ఉన్న కియారా, ఈసారి కథ డిమాండ్ మేరకు ఓ సాహసోపేత సన్నివేశంలో నటించిందనే టాక్ వినిపిస్తోంది. అయితే ఫైనల్ అవుట్‌పుట్ చూసిన తర్వాత, ఆ సీన్ తన పబ్లిక్ ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందేమోనని ఆమె ఆందోళన చెందుతూ, దాన్ని తొలగించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత హీరోయిన్‌గా తీసుకునే నిర్ణయాల్లో మార్పు వస్తుందా అనే ప్రశ్న కూడా ఈ సందర్భంలో ముందుకు వచ్చింది. పెళ్లి తర్వాత పబ్లిక్ పర్సెప్షన్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టడం సహజమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే టైమ్ లో డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తన కథకు ఆ సీన్ కీలకమని భావిస్తే, హీరోయిన్ కంఫర్ట్ కూడా అంతే ముఖ్యమని మరో వర్గం చెబుతోంది. దీంతో క్రియేటివ్ ఫ్రీడమ్, నటీనటుల వ్యక్తిగత ఇమేజ్ మధ్య ఉన్న సున్నితమైన సమతౌల్యం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో అసలు హైలైట్ అవుతున్నది బజ్ మరియు రిస్క్. ఒకవేళ ఆ సీన్‌ను సినిమాలో ఉంచితే, రిలీజ్‌కు ముందే భారీ పబ్లిసిటీ రావడం ఖాయం. సోషల్ మీడియాలో ట్రెండింగ్, డిబేట్లు, కాంట్రవర్సీలు.. అన్నీ కలిసి సినిమాకు ఫ్రీ హైప్ తెచ్చే అవకాశం ఉంది. కానీ అదే సమయంలో నెగిటివ్ ట్రోలింగ్, విమర్శలు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వచ్చే రియాక్షన్ కూడా పెద్ద రిస్క్‌గా మారొచ్చు. ఈ హైప్ సినిమాకి ప్లస్ అవుతుందా? లేక అసలు కథను మింగేస్తుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఇంకా యష్ లాంటి పాన్ ఇండియా స్టార్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం వల్ల ఈ వివాదం ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిపై ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారు? సినిమా మీద అంచనాలు పెరుగుతాయా? లేక ఈ కాంట్రవర్సీ నెగటివ్‌గా మారుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, హీరోయిన్స్‌పై ఇప్పటికీ ఇమేజ్ ప్రెజర్ ఉందా? బోల్డ్ సీన్స్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ ఉన్నాయా? అనే ఫెమినిస్టు చర్చలు కూడా తెరపైకి వస్తున్నాయి. మొత్తానికి, ఈ ఒక సీన్ చుట్టూ తిరుగుతున్న చర్చ ఇప్పుడు కేవలం ఓ సినిమా విషయాన్ని దాటి, ఇండస్ట్రీలోని పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది. చివరికి డైరెక్టర్, హీరోయిన్ కలిసి ఏ నిర్ణయం తీసుకుంటారు? బజ్ కోసం రిస్క్ తీసుకుంటారా? లేక సేఫ్ గేమ్ ఆడతారా? అన్నది చూడాలి.

# తుడరుం డైరెక్టర్‌తో లాలిటన్ మరో క్రైమ్ థ్రిల్లర్!

సీనియర్ హీరోలంతా ఇప్పుడు ఫుల్ స్పీడుతో సినిమాలు చేస్తున్నారు. అయితే మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ వ్యవహార శైలి ఇందుకు పూర్తి భిన్నం. స్వతహాగా మలయాళంలో రాకెట్ స్పీడుతో సినిమాలని పూర్తి చేసే మోహన్ లాల్ మిగతా భాషల హీరోలకు మించి ఏడాదికి మూడు నాలుగు సినిమాల్లో నటిస్తుంటారు. గత ఏడాది కూడా ఇదే పంథాలో సినిమాలు చేసిన మోహన్ లాల్ వాటిని పూర్తి చేసి మరో మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు.ఇప్పటికే మలయాళ మెగాస్టార్ మమ్ముట్టితో కలిసి కొన్నేళ్ల విరామం తరువాత భారీ మల్టీస్టారర్‌మూవీ 'పేట్రియాట్'ని పూర్తి చేశారు. మహేష్ నారాయణన్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ మే 1న భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఇక దీనికి ముందు ఇప్పటికే 'దృశ్యం 3'ని పూర్తి చేసిన మోహల్ లాల్ దీన్ని మే 21కి థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. దీనిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ంఇప్పటికే రెండు భాగాలు సూపర్ హిట్ కావడం, స్టోరీలో సస్పెన్స్ అలాగే కొనసాగుతుండటం.. థర్డ్ పార్ట్‌కు క్యారీ కావడంతో పార్ట్ 3 కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'జైలర్ 2'లో అతిథి పాత్రలోనూ అలరించనున్న లాలిటన్ తాజాగా మరో క్రేజీ థ్రిల్లర్‌ని స్టార్ట్ చేశారు. గత ఏడాది తరుణ్ మూర్తి డైరెక్షన్‌లో మోహన్ లాల్ చేసిన మూవీ 'తుడరుం. క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా మలయాళ, తమిళ, తెలుగు భాషల్లో విడుదలై రూ. 200 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి అందరిని ఆశ్చర్చానికి గురి చేసింది. ఇప్పుడు ఇదే బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో మరో యాక్షన్ థ్రిల్లర్ రూపొందుతోంది. దీనికి 'అతిమనోహరం' అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. చాలా ఏళ్ల విరామం తరువాత మీరా జాస్మిన్ తో మోహన్ లాల్ చేస్తున్న సినిమా ఇది. మోహన్ లాల్ నటిస్తున్న 366వ సినిమా ఇది. ఇందులో మోహన్ లాల్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. జనవరి 23న ఫస్ట్ షెడ్యూల్ స్టార్ట్ అయింది. తాజాగా పూర్తయింది. ఆషిక్ ఉస్మాన్ నిర్మిస్తున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



ప్రజాగళం



## ధాన్యం కొనుగోళ్ళ పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి




నిజామాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా గళం ప్రతినిధి) రైతుల ప్రయోజనార్థం జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం సేకరణ, పసుపు, మొక్కజొన్న కొనుగోళ్ళ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ధాన్యం, మొక్కజొన్న, పసుపు విక్రయాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ 08462-220183 నెంబర్ కు సంప్రదించి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని సూచించారు. ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కంట్రోల్ రూమ్ పని చేస్తుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు కంట్రోల్ రూమ్ లో అందుబాటులో ఉంటారని, రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.కాగా,వరి ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణ కోసం రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1967కు లేదా 180042500333 కు రైతులు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తహాసిల్దార్ కు వినతి



నిజామాబాద్ రూరల్ ఏప్రిల్ 17 (ప్రజా గళం)ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.టీజీఈ -జేఏసీ పిలుపు మేరకు మోపాల్ మండల తరపున తహాసిల్దార్ కు ఉద్యోగస్తుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యూ మోపాల్ మండల అధ్యక్షులు కొట్టూరు దేవిదాస్ మాట్లాడారు. సుదీర్ఘకాలంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తహాసిల్దార్ కు వినతి పత్రం అందజేశామని, వారిద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం చేరే విధంగా స్పందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు భోజన విరామ సమయంలో తమ నిరసనను వ్యక్తం చేశారని ఈ సందర్భంగా దేవిదాస్ తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం స్పందించి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించి సక్రమంగా అమలు అయ్యేటట్టు కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ప్రభుత్వ మాత్రం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల పి ఆర్ టి యూ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ , రాష్ట్ర బాధ్యులు వెంకటేష్ గౌడ్, మద్దినేని శ్రీనివాస్ ,మాధవి , మహేందర్ ఎండల , మండల్ బాద్యులు కడాత్ గోపాల్ , చంద్రు,నవనీత , పి ఆర్ టి యూ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ కి చిక్కిన అబ్కారి శాఖ అవినీతి చేప.



నిజామాబాద్ క్రైమ్, ఏప్రిల్ 17( ప్రజాగళం )అవినీతి మత్తులో కూరుకు పోతున్న అబ్కారి శాఖకు ఏసీబీ రైడ్ పెద్ద షాక్ కు కు చేసింది. ఏకంగా ఎక్సైజ్ శాఖలోని సీఐ స్థాయి అధికారి ఏసిబికి చిక్కడం ఉమ్మడి జిల్లాను కుదిపేసింది. కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ శుక్రవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కాడు. ఒక పని నిమిత్తం బాధితుడి నుండి లంచం డిమాండ్ చేయగా ఏసీబీ ని ఆశ్రయించాడు. దీంతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి సీఐని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని లంచం డబ్బులు స్వాధీనం చేసుకొని విచారిస్తున్నారు. సిఐ అద్దె కు ఉంటున్న ఇంట్లో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. పెద్ద ఎత్తున ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ సంఘటనతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖలో అలజడి మొదలైంది. ఇటీవల ఈ శాఖలో అనేకమైన అవినీతి ఆరోపణలు వినబడుతుండడంతో ఇంకా ఎంతమంది చిక్కుతారోనని భయాందోళనలకు గురవుతున్నారు.

# జూన్ 2 లోగా పీఆర్ సీ ని అమలు చేయాలి

**డిమాండ్ల సాధన కోసం భోజన విరామ సమయంలో ఉద్యోగుల నిరసన**

**ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తాం**



నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 17 ( ప్రజా గళం)దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జూన్ రెండు లోగా పీఆర్ సీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యోగులు భోజన విరామ సమయంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల,కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన... నిజామాబాద్ కలెక్టరేట్ సమీకృత కార్యాలయ ఆవరణలో, నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ జనరల్ పులగం దామోదర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... . తెలంగాణ ఉద్యమ అనంతరం 10 సంవత్సరాల తర్వాత ఉద్యోగుల సమస్యలపై ఉద్యమించుటకు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ , సెక్రటరీ జనరల్ ఏలూరీ శ్రీనివాస్ రావు అధ్యక్షతన, 206 పైగా భాగస్వామ్య సంఘాలతో టీజీ ఈ జేఏసీ ని స్థాపించి, పలుమార్లు 69 పైగా డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసినప్పటికీని, ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగుల సమస్యలను పెడచెవిన పెట్టడం వల్ల, ఉద్యమ కార్యచరణను ప్రకటించిన నేపథ్యంలో... ఇదివరకే ప్రభుత్వానికి నివేదించిన 69 డిమాండ్ లో అతి ముఖ్యమైన నాలుగు డిమాండ్లలో మొదటిది, పీ ఆర్ సీ కమిటీ వేసి 30 నెలల గడుస్తున్నప్పటికిని నేటికి నివేదిక తెప్పించుకోకపోవడం విడ్డూరమని అయన అన్నారు.అతి త్వరగా 51% శాతం ఫిట్మెంట్ తో, 2 వ పిఆర్సిని, అమలు చేయాలని రెండవది ఉద్యోగులకు 13 వేల కోట్లకు పైగా బకాయి పడ్డ పెండింగ్ బిల్లుల అన్నింటిని ఏక మొత్తంగా విడుదల చేయాలని మూడవది అతి ముఖ్యమైనది ఉద్యోగులకు కొత్త హెల్త్ ఇన్సూరెన్స్ విధానాన్ని అమలు చేస్తూ, ఆరోగ్య కార్డులను అమలు చేయాలని మూడవది రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టి మరచినట్టు కాదని, సెప్టెంబర్ 2004 తర్వాత నియమించబడిన ఉద్యోగులందరికీ సి పి ఎస్ స్కీం నుండి రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వీటితోపాటు మిగతా 64 డిమాండ్లను కూడా పరిష్కరించాలని, నిరసన ప్రదర్శనను చేపట్టామని... ఉద్యమ కార్యచరణలో భాగంగా, మే 5 న సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తావ ఎని తెలుపుతూ, అయినను రాష్ట్ర ప్రభుత్వం ,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే, రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు.అనంతరం టీజీఈ జేఏసీ జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ... ఉద్యమ కార్యచరణలో భాగంగా, నిరసన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర బాధ్యులు పులగం దామోదర్ రెడ్డి కి, టీజీఈ జేఏసీ జిల్లా భాగస్వామ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు, అన్ని శాఖల ఉద్యోగులకు మహిళా ఉద్యోగ సోదరులందరికీ ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ. టి జి ఈ జేఏసీ రాష్ట్ర బాధ్యులు దామోదర్ రెడ్డి తెలిపినట్టు పైన తెలిపిన నాలుగు డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనియెడల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణను నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నామని, దీనికి గాను ఉద్యోగులం దరూ సమయత్తనీ కావాలని సూచించారు.ఈ నిరసన కార్యక్రమానికి వీరితోపాటు టిజిఈ జేఏసీ జిల్లా , కో చైర్మన్లు రమేష్, రమన్ రెడ్డి, ధర్మేందర్, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సురేష్, పండరినాథ్, వైస్ చైర్మన్లు విజయ్ సింగ్, శేఖర్ ,అమృత్ కుమార్, ప్రశాంత్ ,మోహన్, ఫైనాన్స్ సెక్రట రీ జాకీర్ హుస్సేన్, టి జి ఈ జేఏసీ జిల్లా కార్యవర్గ సోదరీమణులు అధిక సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రాణాపాయ స్థితిలో సిపిఆర్ ఎంతో ప్రయోజనం

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి**

**ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి**





నిజామాబాద్ క్రైమ్ ఏప్రిల్ 17 (ప్రజాగళం) ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి సిపిఆర్ పద్ధతి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడం ప్రజలలో ట్రాఫిక్ నియమాలు పట్ల బాధ్యత భావం పెంపొందించడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్నారు . ఇందులో భాగముగా శుక్రవారం ఐదవ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో బ్లూ కోర్టు సిబ్బందికి, ఆటో డ్రైవర్లకు సిపిఆర్ పద్ధతి పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ప్రాణరక్షణకు సంబంధించిన అత్యవసర నైపుణ్యాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు వంటి ప్రజలతో నిత్యం సంబంధం కలిగిన వర్గాలు తప్పనిసరిగా విధానం గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.ప్రస్తుతం గుండెపోటు, రోడ్డు ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ సహాయం అందించడంలో సిపిఆర్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. అయితే సమాజంలో ఇంకా చాలామందికి ఈ పద్ధతి పై సరైన అవగాహన లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ శిక్షణలో సిపిఆర్ విధానం , ప్రాథమిక ప్రథమ చికిత్స, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి అంశాలను నిపుణుల ద్వారా వివరించనున్నారు.ప్రతి పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు మాత్రమే కాకుండా సాధారణ ప్రజలు కూడా ఈ శిక్షణలో పాల్గొని అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమయానికి సరైన సహాయం అందిస్తే అనేక ప్రాణాలను కాపాడవచ్చని, అందుకు సిపిఆర్ వంటి నైపుణ్యాలు ప్రతి ఒక్కరికీ అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో భద్రతా చైతన్యం పెంపొందించి, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) జి.బస్వా రెడ్డి , నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సీ.పి మస్తాన్ అలీ, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , ట్రాఫిక్ సి ఐ ప్రసాద్ , ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్ , డాక్టర్ విశాల్ (ఐ.ఎమ్.ఏ ప్రెసిడెంట్ ) , డాక్టర్ రామనేశ్వర్ ( న్యూరాలజిస్ట్ , ( ఐ.ఎమ్.ఏ ట్రెజరీ ), డాక్టర్ శ్రీశైలం (పీడియాట్రెస్ట్) , డాక్టర్ విట్టల్ ఆనస్తేషియా స్పెషలిస్ట్, ఐటీ కోర్స్ సిబ్బంది, బ్లూ కోర్ట్ సిబ్బంది , ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం దృష్ట్యా తాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రతి నివాస ప్రాంతానికి శుద్ధి జలాలు సరఫరా జరగాలి. అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్, ఏప్రిల్ 17 (ప్రజా గళం ప్రతినిధి) వేసవి సీజన్ దృష్ట్యా తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆర్మూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని డొంకేశ్వర్, నందిపేట్, మాక్లూర్, ఆలూర్, ఆర్మూర్ మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా తీరుతెన్నులపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలంలోని ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతు పనులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది వేసవిలో ఏయే ప్రాంతాలలో దాహార్తి సమస్యలు ఉత్పన్నం అయ్యాయని ఆరా తీశారు. ఈసారి ఎల్ నినో ప్రభావం వల్ల సరిపడా వర్షాలు కురిసే అవకాశాలు లేవని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నందున, తాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా చూడాలని, చివరి ప్రాంతాలు, ఎత్తైన ప్రదేశాలలోని నివాసాలకు సైతం నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే ముందుగానే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని, సకాలంలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని అన్నారు. ఈ వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి నెలకొనకుండా అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా మంచినీటి కోసం ప్రజలు నిరసనకు దిగితే, సంబంధిత ఎం.పీ.డీ.ఓలను బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని, ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులలో ప్రజల అవసరాలకు సరిపడా పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. చేతి పంపులు, బోరు బావులకు తక్షణమే ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థకు ఆటంకం కలిగేలా పైప్ లైన్లను ధ్వంసం చేయడం, వాల్వ్ లకు నష్టం చేకూర్చే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఎంపీఓలు, ఏ.ఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో బ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, ఆర్.డబ్ల్యూ. ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర్, మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## నగరంలో ఆదివారం గమనం నాటిక ప్రదర్శన




నిజామాబాద్ సిటీ , ఏప్రిల్ 17( ప్రజాగళం )తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా డైమండ్ జూబ్లీఇయర్ జరుపుకుంటున్న శ్రీ గౌతమ కళా సమితి 19 వ తేదీ ఆదివారం సాయంత్రం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఎన్.సుభాష్ రెడ్డి దర్శకత్వం వహించిన గమనం నాటికను ప్రదర్శిస్తున్నట్లు గౌతమ కళా సమితి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళా సమితి 60వ వార్షికోత్సవంలో భాగంగా కావ్యేషు నాటకం రమ్యం నృత్య ప్రదర్శన, సత్య హరిచంద్ర ఏక పాత్రాభినయం,భక్తి సంగీతం లాంటి ప్రదర్శనలు ఉంటాయని వెల్లడించారు. గమనం నాటిక లో కళా సమితి సీనియర్ నటులు నర్రావుల రఘు,నక్షత్రం శ్రీధర స్వామి, ఇ. సంజీవ్,పి. రాములు, మల్లెపూల శారద, బాల నటుడు విశ్వాస్ లు అద్భుతంగా వారి వారి పాత్రలలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపి ధర్మపురి అరవింద్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,నగర మేయర్ కూరగాయల ఉమా రాణి, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్,గౌతమ కళా సమితి వ్యవస్థాపక సభ్యులు కె. కళాదర్ లు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమానికి నాటక రంగ అభిమానులు ,సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు,సాహితి ప్రియులు తరలిరావాలని గౌతమ కళా సమితి అధ్యక్ష,కార్యదర్శులు ఇంగు శివప్రసాద్, నర్రావుల రఘు విజ్ఞప్తి చేశారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com